నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 12, సెప్టెంబర్ 2024 16 పేజీలు



## కేంద్ర ప్రభుత్వం నిధులు ఏం చేశారో చెప్పాలి

-మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్

2 లో..





2 లో..

- ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన రైతులను గౌరవించాలి
- 2025 మార్చి నాటికి విద్యుత్ ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవాలి
- సమీక్ష సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- రెండవ యూనిట్లో ట్రయల్‌రన్ ప్రారంభం
- పనుల్లో వేగం పెంచాలంటూ అధికారులకు అదేశాలు

# భూ నిర్వాసితులకు సత్వరమే.. పరిహారం అందించాలి

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహోన్నతమైన అశయం కోసం థర్మల్ ప్లాంట్‌కు రైతులను గౌరవించాలని, భూ నిర్వాసితులకు తక్షణమే పరిహారం అందించాలన్నారు. టిజెన్‌కో రూ.30వేల కోట్లతో 2017లో ప్లాంట్ నిర్మాణ పనులు ప్రారంభమైనప్పటికీ 2025 మార్చి నాటికి నిర్ధేశిత లక్ష్యాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పాధన లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. యాదాద్రి అల్ట్రా మెగా సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతు కుటుంబాలకు చెందిన వారిలో అర్హులైన వారికి శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ప్లాంట్ నిర్మాణ పనుల్లో అలస్యం వల్ల అంచనా

**మిర్యాలగూడ, డిసెంబర్ 11 ప్రభాతవార్త**
రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చేందుకు దామరచర్ల మండలం వీర్లపాలెం సమీపంలో టిజెన్‌కో ఆధ్వర్యంలో 4000 మెగా వాట్ల విద్యుత్ సామర్థ్యంతో నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్లాంట్‌ను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్అర్)తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారికి టీజెన్‌కో అధికారులు, సిబ్బంది పుష్పగుచ్చాలిచ్చి ఘనంగా స్వాగతం పలికారు. వైటిపిఎస్ అభివృద్ధి, రెండవ యూనిట్లో అయిల్ సింక్రోనైజేషన్ ప్రక్రియ పై సంబంధిత టీజెక్కో ఉన్నతాధికారులతో సమీక్షించారు. స్టేజ్-1లో భాగంగా ఒకటి, రెండు యూనిట్ ట్రయల్ రన్ అధికారికంగా నిర్వహించారు.



2 లో..

# హామీ అమలుకు.. అందని ఆదేశాలు

- బిల్లులు చెల్లించని ప్రభుత్వ విద్యాసంస్థలు
- ప్రత్యేక పోర్టల్ రూపొందించే పనిలో అధికారులు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3480 పాఠశాలలు
- ఆదేశాలు రాగానే అమలు చేస్తామంటున్న అధికారులు

**ప్రభాతవార్త, సూర్యాపేట:**
వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్తు సౌకర్యాన్ని కల్పిస్తూ హామీ ఇచ్చింది. ఇప్పటికే 6 గ్యారంటీలలో భాగంగా గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్లు లోపు విద్యుత్తు వాడుకున్న వారికి జీరో బిల్లులు వస్తున్నాయి. సదరు వినియోగదారులు విద్యుత్తు బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ క్రమంలోనే ప్రభుత్వ విద్యా సంస్థలకు సైతం ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. నేటికీ విద్యుత్ శాఖ అధికారులకు ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదు. బిల్లులు మాత్రం విద్యాసంస్థలకు వస్తున్నాయి.

2 లో..

# గణేష్ నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు

- -ఉత్సవ కమిటీ నిర్వాహకులు శాంతి సంఘం సభ్యులతో సమావేశం
- -శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలి
- -10ఫీట్ల లోపు విగ్రహాలు వల్లభరావు చెరువు
- -10ఫీట్ల పైన విగ్రహాలు 14మైలు వద్ద నిమజ్జన కార్యక్రమం
- -డీఎస్పీ కె.శివరాంరెడ్డి



2 లో..

# జర్నలిస్టుల అక్రమ భూమి రిజిస్ట్రేషన్లు రద్దు

-ఉత్తర్వులు జారీ చేసిన అదనపు కలెక్టర్

**నల్లగొండ, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:**
జిల్లా కేంద్రంలోని ఎనిమిది మంది జర్నలిస్టులు జీవోనెంబర్ 59లోను లొసుగులను ఆసరా చేసుకొని ఇరిగేషన్ శాఖకు చెందిన సుమారు రూ.10కోట్ల విలువ చేసే భూమిని గత ఏడాది అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ అంశంపై జర్నలిస్టు సంఘాలు అదనపు కలెక్టర్ స్పందించారు. జర్నలిస్టుల అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేస్తూ



బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జీవో నెంబర్ 59 ప్రకారం జర్నలిస్టులు నకిలీ పత్రాలను సృష్టించి గత ఏడాది జూలై 28న నల్లగొండ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఇరిగేషన్ ల్యాండ్‌ను రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. దీనిపై జర్నలిస్టు సంఘాలు ఆందోళన చేయడంతో అప్పటి కలెక్టర్ శ్రీనివాసును విచారణ అధికారిగా నియమించారు. జరిగిన అక్రమాలపై పూర్తిస్థాయిల విచారణ జరిపిన అదనపు కలెక్టర్ జర్నలిస్టులు అక్రమంగా ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, వీటిని రద్దు చేయాలని సీసీఎల్‌ఏకు నివేదిక ఇచ్చారు. ఈ మేరకు సీసీఎల్‌ఏ ఈ రిజిస్ట్రేషన్‌లను రద్దు చేసేందుకు నిర్ణయించింది. సీసీఎల్‌ఏ ఆదేశాల

2 లో..

## భూ నిర్వాసితులకు సత్వరమే పరిహారం అందించాలి

(మొదటి పేజీ తరువాయి..)

వ్యయం పెరిగిందని, అయినప్పటికీ ప్రభుత్వం ప్రత్యేక చొరవతో నిర్ధేశిత లక్ష్యాలను చేరుకొని 5 యూనిట్ల ద్వారా 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పాధన కార్యక్రమానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్లాంట్లో పనిచేసే కూలీల సంఖ్యను పెంచాలని, పవర్‌ప్లాంట్ నుండి దామరచర్ల వరకు బొగ్గు రవాణా ఇతర అవసరాల కొరకు నాలుగు లైన్ల ప్రత్యేక రహదారి పనుల్లో వేగం పెంచాలన్నారు. 1,2 యూఇనట్లను పూర్తి చేసి జాతికి అంకితం చేయనున్నట్లు తెలిపారు. బొగ్గు రవాణాకు విష్ణుపురం నుండి ప్లాంట్ వరకు నిర్మిస్తున్న ఎనిమిది కిలోమీటర్ల రైల్వే లైన్ నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నట్లు తెలిపారు. పునరావాసం, ఉపాధి చూపే వరకు అవసరమైన భృతి చెల్లింపులకు అర్అండ్అర్ నిధులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వైటిపిఎస్‌తో పాటు, పులిచింతల ప్రాజెక్ట్‌లో భూములు కోల్పోయిన వారికి తక్షణమే వారి కుటుంబాలలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అదేశించిన ఉప ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అంతే కాకుండా వైటిపిఎస్‌లో చిన్న చిన్న సబ్ కాంట్రాక్టర్స్ కు పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని, అలాగే ట్రాన్స్ ఫార్మర్లు, సబ్‌స్టేషన్లు మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నలుగు సంవత్సరాలు అలస్యమైనప్పటికీ ప్రాజెక్ట్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పనులను పూర్తి చేస్తుందని, ఈ డిసెంబర్ నాటికి మూడు యూనిట్లు , 2025నాటికి అన్ని యూనిట్లు పూర్తి చేసి విద్యుత్‌ను అందించనున్నట్లు తెలిపారు. భూములు ఇచ్చిన వారికి జాబితా రూపొందించి వారికి న్యాయం చేయాలని జి ల్లా కలెక్టర్‌ను అదేశించారని అయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణఅమిత్, ప్రాజెక్ డైరెక్టర్లు సచ్చిదానంద, అజయ్, చీఫ్ ఇంజనీర్ సమ్మయ్య, పివి శ్రీనివాస్, జి. శ్రీనివాస్‌రావు, ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. దామరచర్ల మండలం వీర్లపాలెం సమీపంలోని యాదాద్రిపవర్ థరల్ ప్లాంట్‌కు వచ్చిన సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అయన వెంట డిసిసి అధ్యక్షుడు శంకర్‌నాయక్, రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, పొదిల శ్రీనివాస్,తమ్మడబోయిన అర్జున్, కట్టెబోయిన రామలింగయ్యయాదవ్‌లున్నారు.

## కేంద్ర ప్రభుత్వం నిధులు ఏం చేశారో చెప్పాలి

**-మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్**

నల్లగొండ, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు జాతీయ గ్రామీణాభివృద్ధి పథకం ద్వారా అందజేస్తున్న రూ.వందల కోట్లకు రాష్ట్ర ప్రభుత్వం లెక్కలు చెప్పకపోవడంతో నూతనంగా ఇవ్వాల్సి న నిధులు ఇవ్వడంలో ఆలస్యం అవుతుందని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు ఏ పనుల కోసం ఖర్చు చేశారో లెక్కలు చెప్పకుండా నిధులు ఇవ్వడం లేదని రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేయడం మానుకోవాలని సూచించారు. బడ్జెట్‌లో కెటాయించిన విధంగా కేంద్రం ప్రతి పైసా ఖర్చు చేస్తుందని చెప్పారు. వర్షాలతో గ్రామాలలో పారిశుధ్య కార ్యక్రమాలు నిర్వహించడానికి నిధులు లేక అధికారులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. విషజ్వరాలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సి న ప్రభుత్వం ఎక్కడా కనిపించడం లేదన్నారు. గ్రామాలకు గ్రామాలు జ్వరాల భారిన పడుతున్నాయని చెప్పారు. ఆసుపత్రుల స్థాయి పెంచిన సిబ్బందిని పెంచలేదన్నారు. ప్రజల అవసరాల కోసం ఆసుపత్రుల స్థాయి పెంచి స్టాఫ్ కెటాయించకుండా వైద్య సేవలు ఎలా అందిస్తారని ప్రశ్నించారు వ్యాధి నిర్ధారించడానికి ఆసుపత్రులలో కిట్స్ లేవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. రైతులకు రుణమాఫీ రూ.2లక్షలు చేస్తామని చెప్పి చేసింది ఏమి లేదన్నారు. రేషన్‌కార్డు పేరుతో లింకుపెట్టి రెండు లక్షల రుణమాఫీ అమలు చేయడం లేదని రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని చెప్పారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడి కోసం ఇవ్వాల్సి న రైతుబంధు ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. ఎలాంటి ఖర్చులేని ధరణి సమస్యను నేటికి పరిష్కరించడం లేదన్నారు. కేసీఆర్ మోసం తెలుసుకోవడానికి ప్రజలకు ఆరేండ్లు పడితే రేవంత్ సర్కార్ మోసం గురించి ఆరు మాసాలలోపు గుర్తించారని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే భాజాపా ఆధ్వర్యంలో పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాజాపా రాష్ట్ర ఉపాధ్యాక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, గోలి మదుసూదన్ రెడ్డి, బండారు ప్రసాద్, పిల్లి రామరాజు యాదవ్, కంకణాల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హామీ అమలుకు అందని ఆదేశాలు

(మొదటి పేజీ తరువాయి..)

బిల్లులు మాత్రం విద్యాసంస్థలకు వస్తున్నాయి. బిల్లులు మాత్రం విద్యాసంస్థలకు వస్తున్నాయి. బిల్లులు చెల్లించకపోయిన విద్యుత్ శాఖ అధికారులు మాత్రం కరెంటు కనెక్షన్స్ తొలగించడం లేదు. విద్యుత్ సరఫరాను కూడా నిలిపివేయడం లేదు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయకుండా కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ నుండి మాత్రం నేటికీ ఎలాంటి స్పష్టమైన ఆదేశాలు ఉచిత విద్యుత్ పై అందలేదని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు అంటున్నారు. జూలై బిల్లులు ఆగస్టు మొదటి వారంలో వచ్చాయి. ఆగస్టు బిల్లులు సెప్టెంబర్ మొదటి వారంలో వచ్చాయి. ప్రభుత్వ విద్యాసంస్థల ప్రధాన ఆచార్యులు బిల్లులు తతీసుకుంటున్నారే తప్ప రెండు మాసాలుగా చెల్లించడం లేదు. విద్యాశాఖ అధికారులు కూడా బిల్లులు చెల్లించమని ఒత్తిడి చేయడం లేదు. ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు జారీ కాకపోవడంతో సందిగ్ధ పరిస్థితి నెలకొంది. విద్యాసంస్థలకు విద్యుత్తు భారము తగ్గుతున్నప్పటికీ ప్రభుత్వానికి మాత్రం నష్టం వాటిల్లుతుంది. భారం పడుతుంది. ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేసేందుకు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వము వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ సౌకర్యము కల్పించేందుకు ప్రభుత్వము నిర్ణయించింది. ఎక్కువ విద్యుత్తు వాడకము గురుకుల పాఠశాలలు, మోడల్ స్కూల్స్, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో జరుగుతుంది. ఎక్కువ మొత్తంలో ఆయా పాఠశాలల్లో బిల్లులు వస్తున్నాయి. హాస్టల్ సౌకర్యం లేని ప్రభుత్వ పాఠశాలలకు అంతగా బిల్లులు రావు. అయినప్పటికీ ప్రభుత్వము ఇచ్చిన హామీ ప్రకారము నేటికీ విద్యుత్ శాఖ అధికారులకు ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయకపోవడం ప్రశ్నార్థకంగా మిగిలింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3480 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 715 ప్రాథమిక, 181 ప్రాథమికోన్నత, 383 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 1126 ప్రాథమిక, 128 ప్రాథమిక ఉన్నత, 229 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 481 ప్రాథమిక, 68 ప్రాథమికోననత, 163 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటితోపాటు వసతి గృహాలు, కళాశాలలు, ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయి. వీటన్నిటికీ ఉచిత విద్యుత్తు అందించేందుకుగాను విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక ఆన్లైన్ పోర్టల్ రూపొందించాలని నిర్ణయించారు. విద్యాసంస్థలు ఏ శాఖ పరిధిలోకి వస్తే సంబంధిత ఉన్నతాధికారికి పోర్టల్ లాగిన్ సదుపాయము కల్పించనున్నారు. సదరు అధికారి విద్యాసంస్థలకు ఉచిత సర్వీసుల వివరాలు నమోదు చేయడంతో పాటు తొలగించడం సవరణ చేసే అవకాశం కల్పిస్తారు. విద్యాలయాల సర్వీసులు బిల్లులను సంబంధిత శాఖకు వచ్చే బడ్జెట్ నుంచి ప్రతినెల విద్యుత్ సంస్థలకు చెల్లించాలి. విభాగ అధిపతులకు బడ్జెట్ కేటాయింపుల నుంచి బిల్లులు చెల్లించటానికి వీలుగా ఆన్లైన్ పోర్టల్‌ను రాష్ట్ర ఆర్థిక శాఖతో అనుసంధానిస్తారు. ప్రస్తుతం మాత్రం విద్యుత్ సరఫరాను విద్యాసంస్థలకు కొనసాగిస్తున్నామని బిల్లులు చెల్లించకపోయినా కనెక్షన్స్ తొలగించడం లేదని ప్రభుత్వ ఆదేశాలు రాగానే పూర్తిస్థాయిలో అమలు చేస్తామని అధికారులు అంటున్నారు. ఒకవైపు వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, మరోవైపు గృహజ్యోతి పథకంలో భాగంగా ఉచిత విద్యుత్తు, విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్తు ప్రభుత్వంపై మోయలేని భారం పడుతుంది. అయినప్పటికీ ఇచ్చిన హామీ అమలు చేసేందుకు ప్రభుత్వము శతవిధాలా కృషి చేస్తుంది. ప్రభుత్వం నుండి నేటికీ ఆదేశాలు రాకపోవడంతో విద్యుత్ శాఖ అధికారులు మాత్రం ప్రత్యేక ఆన్లైన్ పోర్టల్ రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు. ప్రస్తుతము విద్యాసంస్థల ప్రధాన ఆచార్యులు బబిల్లులు వస్తున్నప్పటికీ చెల్లించకపోవడంతో ప్రభుత్వము ఆదేశాలు జారీ చేయకపోతే ఒకేసారి తిరిగి బిల్లులు చెల్లించాలి అంటే ఇబ్బందులు తప్పవు. వెంటనే ప్రభుత్వము ఆదేశాలు జారీ చేయాలని ఎస్ఎంసి కమిటీ సభ్యులు కోరుతున్నారు.

## గణేష్ నిమజ్జనానికి పటిష్టమైన బందోబస్తు

నల్లగొండ, సెప్టెంబరు 11 ప్రభాతవార్త: గణేష్ నవరాత్రి ఉత్స వాలు, శోభయాత్ర శాంతియుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీ భద్రతా చార్యలను చేపట్టామని నల్లగొండ డీఎస్పీ కె.శివరాంరెడ్డి తెలిపారు. అందరూ ప్రశాంత వాతావరణంలో నిమజ్జమునకు సహకరించాలని అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీసు అడిటోరియంలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్స వ కమిటీ నిర్వాహకులు, శాంతి సంఘం సభ్యులు, గణేష్ మండపాల నిర్వాహకులతోఓ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీసు వారి సూచనలకు అనుగుణంగా నిర్వాహకులు, ఉత్స వ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతంగా నిమజ్జనం పూర్తి అయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. నిమజ్జనం అంతయు ప్రశాంత వాతావరణంలో పూర్తి అయ్యేలా భద్రత పరమైన అన్ని చర్యలను చేపట్టామని, శోభయాత్ర సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా తమకు కెటాయించిన మార్గం గుండా మాత్రమే వెళ్లాలని అన్నారు. అవసరమైన అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, స్థానిక గజ ఈతగాళ్లను నిమజ్జన ప్రాంతంలో అందుబాటులో ఉంచామని,శోభయాత్ర వెళ్లే మార్గంలో ఇతర శాఖల సమన్వయంతో ఎటువంటి అవాంతరములు తలెత్తకుండా పటిష్టమైన చర్యలను తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా పట్టణ కేంద్రంలోని 10ఫీట్లలోపు విగ్రహాలు నిమజ్జనం కొరకు వల్లభరావు చెరువు నందు ఏర్పాటు చేశామని 10ఫీట్లపై బడిన విగ్రహాలు 14మైలు వద్ద నిమజ్జనం ఏర్పాటు చేయడం జరిగిందని ఇట్టి విషయాన్ని గమనించగలరని అన్నారు. నిమజ్జనం సందర్భంగా డీజేలు, సౌండ్ సిస్టంలు, బాణాసంచాలు కాల్చడం వంటివి చేయరాదని తెలిపారు. ముఖ్యంగా యువకులు నిమజ్జనం సమయంలో సంయమనం పాటించాలని అన్నారు. వినాయక నిమజ్జన శాంతియుతంగా, సామరస్యంగా జరుపుకోవాలని అందుకు ప్రజలు పూర్తిగా పోలీసు వారికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ ఇన్‌స్పెక్టర్ డానియల్ వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ రాజేశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ క్రాంతి ఎస్ఐ టూటౌన్ ఎస్ఐ నాగరాజు, సిబ్బంది గణేష్ ఉత్స వ కమిటీ సభ్యులు, శాంతి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అక్రమ భూమి రిజిస్ట్రేషన్లు రద్దు

(మొదటి పేజీ తరువాయి..)

మేరకు అదనపు కలెక్టర్ శ్రీనివాస్ 8మంది జర్నలిస్టులు చేసుకున్న 2232గజాల భూమి రిజిస్ట్రేషన్‌లను రద్దు చేస్తూ గత నెల 14న ఉత్తర్వులు జారీ చేశారు. కొన్ని కారణాల వల్ల ఈ ఉత్తర్వులను అధికారులు బహిర్గతం చేయలేదు. అధికారుల అలసత్వంపై జర్నలిస్టు సంఘాలు గత రెండు రోజుల నుంచి ఆందోళన జరుపుతున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం బుధవారం ఉత్తర్వుల కాఫీని బహిర్గతం చేసింది. ఇలా ఉండగా టీయుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ అక్రమాలకు పాల్పడ్డ విలేకరుల రిజిస్ట్రేషన్‌లను రద్దు సంతోషించే పరిణామమే, వారి అక్రమాలకు అండగా నిలబడి ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. 8మంది జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టాలపై ప్రజలకు మరింత గౌరవం పెరిగేలా చూడాలని కోరారు.

## మహాలక్ష్మి పథకాన్ని వెంటనే అమలు చేయాలి

**ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్**

ములకలపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త: ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసి మహిళలకు రూ.2500లు ఇవ్వాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రం ములకలపల్లిలో జరిగిన ఐద్వా 8వ మహాసభకు ఆమె ముఖ్య అతిధిగాహాజరై మాట్లాడారు. మహిళలకు సంక్షేమ పథకాలు అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమౌతున్నాయని అన్నారు. దేశంలో మహిళలపై అఘాయిత్యాలు రోజురోజుకి పెరుగుతున్నాయని, పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం మహిళల పట్ల చిన్నచూపుగా వ్యవహరిస్తుందని అన్నారు. కేంద్రంలో బిజెపి వచ్చాక మహిళలకు భద్రద, భరోసా లేకుండా పోయిందన్నారు. మహిళలు ఉద్యమాల ద్వారా కొన్ని హక్కులు సాధించుకున్నప్పటికి ప్రపంచీకరణ, ఆర్థిక విధానాల నేపథ్యంలో సమస్యల సుడిగుండంలో నెట్టబడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వలస ఆదివాసీ మహిళల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. మహిళలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 50శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. అఖిల భారత ప్రజాతంత మహిళాసంఘం రాష్ట్ర 4వ మహాసభలు కత్తగూడెంలో అక్టోబర్‌ల జరగనున్నాయని వీటిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బుగ్గవీటి సరళ, మందలపు జ్యోతి, వాణి, మేకల అనసూర్య, పాయం అమల, లక్ష్మి, సమ్మక్క, మీనాక్షి పాల్గొన్నారు.

# యువకుడి దారుణ హత్య

## గొంతు కోసి చంపిన దుండగులు



**నాగారం || ప్రభాతవార్త** నాగారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామ శివారులో ఎస్సారెస్పీ కాలువ వెంట యువకుడిని గొంతు కోసి దారుణంగా హత్య చేసిన సంఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి మున్సిపాలిటీకి చెందిన వనగండ్ల కిరణ్‌కుమార్(27) రోజు మాదిరిగానే కారు కిరాయికి వెళ్లి కారును తిరుమల హిల్స్‌లోని సాయిబాబా గుడి దగ్గర పార్క్ చేసి తిరిగి ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అదే గ్రామానికి చెందిన పత్తేపురం విజయ్ అతని కుటుంబ సభ్యులు మరియు తన అనుచరులతో కలిసి మంగళవారం రాత్రి పథకం ప్రకారం బైక్‌పై వెళ్తున్న అతన్ని అడ్డగించి మారణాయుధాలతో దాడి చేసి అక్కడి నుండి కారులో డి.కొత్తపల్లి గ్రామ శివారులో ఎస్ఆర్ఎస్‌పి కాల్వ వద్దకు తీసుకొచ్చి గొంతు కోసి అతి కిరాతకంగా చంపినట్లు పోలీసులు తెలిపారు. బుధవారం ఉదయం అటుగా వెళ్లిన స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో



విషయం వెలుగులోకి వచ్చింది. సమాచారం అందుకున్న సిఐ రఘువీర్‌రెడ్డి, ఎస్ఐ ఐలయ్య తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకోని మృతదేహాన్ని పరిశీలించి క్లూస్ టీం డాగ్ స్క్వాడ్ సహకారంతో విచారణ చేపట్టారు. సంఘటన స్థలాన్ని సూర్యాపేట జిల్లా డిఎస్పీ రవికుమార్ సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృతుడి అన్న వనగండ్ల సాయిబాబా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# బునాదిగాని కాల్వ పూర్తి చేయకుంటే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిస్తాం

## : సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్

**బీబీనగర్, సెప్టెంబర్ || ప్రభాతవార్త** పాలకులు నిధులు కేటాయించి బునాదిగాని కాల్వను వెంటనే పూర్తి చేయాలని, లేని పక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడి చేపడతామని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ హెచ్చరించారు. బుధవారం రాయపాడు, మగ్దంపల్లి, రాయపాడు తండా, బీబీనగర్ గ్రామాల్లోని మూసీ ప్రక్షాళన ఏయాలని చేపట్టిన బైక్ ర్యాలీని వారు ప్రారంభించారు. పోచంపల్లి చౌరస్తా సెంటర్‌లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ బునాదిగాని కాల్వ పూర్తి చేయాలని, సిపిఎం ఆధ్వర్యంలో గతంలో పోరాటం చేయడం జరిగిందని, పాలకులు హామీలు ఇచ్చి విస్మరిస్తున్నారని, గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా బునాదిగాని కాల్వను సత్వరం పూర్తి చేయాలన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డిలు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం దిశగా



ఎమ్మెల్యే చొరవ తీసుకుని ముందుకు సాగాలని, లేని పక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడి చేపడతామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, ఎరుకల భిక్షపతి, బండారు శ్రావణం, జంగయ్య, నాయులు బండారు శ్రీరాములు, సతీస్, శివగల పాండు, చెంచల సురేందర్, మంద కిరణ్ కుమార్, శ్రావణ్ తదితరులున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో దివీస్ నోటు పుస్తకాల పంపిణీ

*చౌటుప్పల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*




చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని ప్రాథమిక, జెడ్పీ ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు దివీస్ యాజమాన్యం రూ.9.11 లక్షలతో సమకూరిచ్చ నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిల్స్‌ను బుదవారం పాఠశాల ఆవరణలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ మహేశ్వరీ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బాషా, వెబ్బర్ చైల్డ్ హోం ప్రధానోపాద్యాయులు కోటేశ్వంరావు, ఉపాధ్యాయులు, దివీస్ అధికారులు జి.వెంకటేశ్వర్లు, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.

# పార్థివ దేహానికి నివాళులర్పించిన మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్

**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ ||:** హాలియా మున్సిపాలిటీ 12వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఎడ్ల సోమయ్య మాతృమూర్తి ఎడ్ల అనసూర్య మృతి చెందగ అమె పార్థివ దేహానికి మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి బుదవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నకిరేకంటి సైదులు, కోటి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు

*బీబీనగర్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*

బీబీనగర్ పట్టణంలోని శ్రీ లక్ష్మి నర్సింహస్వామి లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక మండపం వద్ద బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంజాల రామాంజనేయులుగౌడ్, పోటోళ్ల శ్యామ్‌గౌడ్, మాజీ ఎంపిపి టంటం లక్ష్మయ్య, మాజీ జెడ్పీటిసి సందిగారి బస్వయ్య, మాజీ ఎంపిటిసిలు ఆగమయ్యగౌడ్, వెంటకేశంగౌడ్, గోళి నరేందర్‌రెడ్డి, కాసుల ఆంజ నేయులు, మల్లగారి శ్రీనివాస్‌గుప్తా, పంజాల పెంటయ్య, బెండ ప్రవీణ్,సురేష్, శ్రీనివాస్; మహేష్, జంగారెడ్డి, రమేష్, శ్రీకాంత్, సంతోష్, జంగయ్యలు పాల్గొన్నారు. అనంతరం పోటోళ్ల శ్యామ్‌గౌడ్ సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానంను వారు ప్రారంభించారు.



# టి.పిసిసి అధ్యక్ష పదవి బిసీలకు ఇవ్వడం పట్ల హర్షం

**సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ || ప్రభాతవార్త**



కతెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా బిసీ సామాజిక వర్గానికి చెందిన బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ ఎంపిక కావడం పట్ల బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బిసిల ఆకాంక్షలను గౌరవించి సామాజిక సమీకరణాల దృష్టిలో పెట్టుకుని బిసిలకు సముచిత స్థానం కల్పించడం పట్ల ఆయన కాంగ్రెస్ అధినాకులు సోనియా, రాహుల్, ఖడ్గే, సిఎం రేవంత్‌రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## ఉరివేసుకుని మహిళ ఆత్మహత్య

*చౌటుప్పల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలో ఓ మహిళ ఉరివేసుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మల్కాపురంలో ఓ మహిళ ఉరివేసుని ఆత్మహత్య చేసుకున్నట్లు 100కు డయల్ వచ్చిందని, వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని చూడగా ఉరివేసుకుని మృతి చెందింది. మారెడ్‌పల్లికి చెందిన జె.సునిత(28) అదే ప్రాంతానికి చెందిన రవితో ప్రేమ వివాహం చేసుకుంది. గత ఆరు నెలల క్రితం అదే ప్రాంతానికి చెందిన సాయికుమార్‌తో వివాహం చేసుకుంది. గత 20 రోజుల క్రితం ఇరువురు చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని బుచ్చిరెడ్డి ఇంట్లో నివాసం ఉంటున్నారు. భర్త కూలీ పనికి వెళ్తున్న సమయంలో ఈ రోజు ఉదయం తనతో పాటు రమ్మని అనగా తాను రానని, ఇంట్లోనే ఉంటానని చెప్పింది. కూలీ పనులు ముగించుకుని ఇంటికి వచ్చిన తర్వాత తలుపులు తట్టగా ఎంతకు తీయకపోవడంతో ఇంటి వెనుక నుంచి గోడ దూకి లోనికి వెళ్లి చూడగా చీరతో ఉరివేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ సిహెచ్‌సికి తరలించినట్లు తెలిపారు.

# నీట్ పీజి సెంట్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 123వ ర్యాంకు సాధించిన చౌటుప్పల్ వాసి

*చౌటుప్పల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*



నీట్ పీజి సెట్-2024 ఫలితాల్లో చౌటుప్పల్‌కు చెందిన డా॥గుగులోతు సచిన్ సాయినాయక్ జాతీయ స్థాయిలో(ఎస్టీ విభాగంలో) 123వ ర్యాంకు సాధించారు. సచిన్ ప్రాథమిక విద్య చౌటుప్పల్‌లో సాగింది. ఎంబిబిఎస్ మహేశ్వరీ మెడికల్ కళాశాలలో పూర్తి చేశారు. పట్టుదలతో ఎలాంటి కోచింగ్ తీసుకోకుండా ఇంటి వద్దనే ఉంటూ పరీక్షలకు హాజరు అయినట్లు ఆయన తెలిపారు. తాను సాధించన ఫలితం తమ తల్లిదండ్రులు శంకర్ నాయక్, అరుణల ప్రోత్సాహంతోనే సాధించానన్నారు. తండ్రి పోస్టు మాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు.

# రైతుల సంక్షేమమే లక్ష్యంగా నిరంతర కృషి

## : సింగిల్‌విండో చైర్మన్ దామోదర్‌రెడ్డి



**చౌటుప్పల్, సెప్టెంబర్ || ప్రభాతవార్త** రైతుల సంక్షేమమే లక్ష్యంగా సహకార సంఘం నిరంతరం పాటుపడుతుందని చౌటుప్పల్ సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. సహకార సంఘం సమావేశం బుధవారం నిర్వహించారు. జమ ఖర్చులను కార్యదర్శి చదివి వినిపించగా సభ ఆమోదించింది. అనంతరం సంఘంలో పనిచేసి విరమణ పొందిన వై.చంద్రయ్యను ఘనంగా సత్కరించారు. విరమణ అనంతరం వచ్చిన బెనిఫిట్స్ చెక్కును అందజేశారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, కార్యదర్శి వై.రమేష్, డైరెక్టర్లు కృష్ణ, వెంటకయ్య, శ్రీశైలం, దుబ్బాక శశిధర్‌రెడి ,డ బాలరాజు తదితరులున్నారు.

# వరద బాధితులకు అండగా రెడ్ క్రాస్ సొసైటీ

కోదాడ (ప్రభాతవార్త):



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కోదాడ ఖమ్మం ప్రాంతాలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో పట్టణానికి చెందిన రెడ్ క్రాస్ సొసైటీ వరద బాధితులకు అండగా నిలిచింది. బుధవారం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలోని కాల్వ ఒడ్డు ప్రాంతంలో నిరాశ్రయులైన 500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని చేయడంతో పాటు వారికి అవసరమైన దుస్తులను సబ్బులను ఇతర నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ ప్రమీల శ్రీపతి రెడ్డి, పబ్బా గీతాదేవి, యాదరాణి, కొండూరు మాధవి, తొడుపునూరు మంజుల పల్లవి, ప్రభాకర్, శైలజ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మునగాల (ప్రభాతవార్త):



రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మాధవరం సబ్ సెంటర్‌ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిబ్బంది సమయపాలన పాటించాలి, ప్రజలకు అందుబాటులో ఉండాలి, సీజనల్ గురించి అవగాహన కల్పించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకోబడతాయి అన్నారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి అక్కడికి వచ్చిన గర్భిణీ స్త్రీలను బాలింతలను వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. ప్రజలకు అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. సిబ్బంది అందుబాటులో ఉండి వ్యాధులు రాకముందే ప్రజలకు అవగాహన కల్పించి వారిని చైతన్య పరచాలని కోరారు. ప్రస్తుతం సీజన్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, ఫైలేరియా, డయేరియా వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ రవితేజ, ఆరోగ్య విస్తరణ అధికారి బి.భాస్కర్ రాజు, హెల్త్ అసిస్టెంట్లు లింగం రామకృష్ణ, లింగయ్య, ఏఎన్ఎంలు శాంతమ్మ, లలిత, ఆశ వర్కర్లు రమణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం చేపట్టాలి

నడిగూడెం, సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త):

ప్రతి రైతు మారుతున్న కాలానికి అనుగుణంగా కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపులు మొలుగూరి గోపయ్య కోరారు. బుధవారం నడిగూడెం మండలం రత్నవరం గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయం చేస్తున్న కన్నీబోయిన రామారావు వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన అనంతరం ఆయన రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రస్తుత సీజన్‌లో వరి పంట పెరిగే దశలో ఉందని, ఈ దశలో జీవామృతం ద్రావణం నేలకి పారిస్తే నేలసారం పెరుగుతుందన్నారు. అలాడే చీడ పీడల నివారణకి వేప గింజల ద్రావణం లేదా నీమస్త్రం, తూటికాడ కషాయం, ఆవు పేడ, మూత్రం, ఇంగువ ద్రావణం, బ్రహ్మాస్త్రం, వాడితే సమర్థవంతంగా నివారించవన్నారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం అని, పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కన్నీబోయిన రామారావు, రామిని రామ్ రెడ్డి, కొంపెల్లి వెంకటరెడ్డి, కన్నీబోయిన సైదయ్య, మిర్యాల ఆంజనేయులు, సిరి ఫౌండేషన్ కార్యదర్శి గంటెపంగు నాగరాజు పాల్గొన్నారు.



# కోదాడలో 10 కోట్లతో జిల్లాస్థాయి నైపుణ్యాభివృద్ధి కేంద్రం

కోదాడ (ప్రభాతవార్త):

వృత్తి విద్యా నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల కృషితో కోదాడ పట్టణంలో రూ.10కోట్లతో జిల్లా స్థాయి నైపుణ్య అభివృద్ధి కేంద్ర భవజన నిర్మాణాన్ని ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం రూ.10కోట్ల మంజూరి చేస్తూ జీవో నెంబర్ 731ని జారీ చేసినట్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి ప్రకటనలో తెలిపారు. ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు పలు విద్యాలయాలకు నిలయంగా ఉన్న కోదాడ పట్టణంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ రావడం ఈ ప్రాంత విద్యార్థులకు ఒక వరంలా మారనుంది. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా వృత్తి, విద్య నైపుణ్యాన్ని పెంపొందించుకొని తద్వారా యువత ఉపాధి అవకాశాలు పొందవచ్చు. ఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నందు ఏ ఏ విభాగాల కోర్సులు ఉంటాయి, కోర్సుల్లో సీట్ల సంఖ్య ఎన్ని ఉంటాయి అనేది తెలియాల్సి ఉంది.

# వరద బాధితులకు అండగా ప్రభుత్వం

-నిత్యవసరాలు అందజేసిన ప్రభుత్వం

-విద్యుత్ పునరుద్ధరణకు విద్యుత్ శాఖ కృషి



**కోదాడ ప్రభాతవార్త:** గత పది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు కోదాడ మండలం అతలాకుతలమైన ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి వరద బాధితులను అన్ని రకాలుగా ఆదుకుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత పది రోజులుగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కంటిపై కునుకు లేకుండా నియోజకవర్గం మొత్తం కలియ తిరుగుతూ జరిగిన నష్టాలను అంచనా వేస్తూ నష్టపోయిన వారికి సహకారాన్ని అందిస్తూ నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. కాంగ్రెస్ నాయకుడు బాషబోయిన భాస్కర్ మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ అర్థహితమైన విమర్శలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యేపై, ప్రభుత్వంపై అవాకులు చవాకులు పేలితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా ఇటీవల మృతి చెందిన మాజీ జెడ్పిటీసీ మందలపు కృష్ణకుమారికి మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సమావేశంలో నాయకులు నంబూరి సూర్యం, సీతారాం రెడ్డి, ఒరుగంటి శ్రీనివాసరెడ్డి, అమరనాయని వెంకటేశ్వరరావు, జెంజిమెన్, శరభయ్య, వెంకటాచారి, రామకృష్ణారెడ్డి, నరోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్

నడిగూడెం,సెప్టెంబర్11, (ప్రభాతవార్త :

నడిగూడెం నుంచి కలకోవ గ్రామానికి వెళ్లడానికి నడిగూడెం చౌదరి చెరువు నిండినప్పుడు రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ అన్నారు. కాజ్వే నిర్మించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. చెరువు నిండగానే మనిషి లోతు నీళ్ళు నిల్వ ఉంటున్నాయి. చెరువు అలుగు నుంచి కలకోవ గ్రామానికి ప్రజలు వెళ్ళి వస్తుంటారు. వర్షాలు కురిసి వరదలు వచ్చినప్పుడు, చెరువు నిండినప్పుడు ప్రజలు సమస్యను ఎదుర్కొంటున్నారని అన్నారు. కాజ్వే నిర్మిస్తేనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. గతంలో అధికారులకు పలు సార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. నీరు తగ్గగానే నిధులు మంజూరు చేయించి కాజ్వే నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని సతీష్ కోరారు.

# నేడు శాంతి కమిటీ సమావేశం

మునగాల (ప్రభాతవార్త):



నేడు శాంతి కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మునగాల మండల పరిధిలోని అన్ని గ్రామాల, అన్ని కులాల కుల సంఘాల పెద్ద మనుషులు, గ్రామ పెద్దలు, అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు, అన్ని గ్రామాల వినాయక విగ్రహ కమిటీ పెద్దలు గురువారం 10:30 గంటలకు మునగాల గ్రామంలోని రైతు వేదికలో గణేష్ పండుగను దృష్టిలో ఉంచుకొని శాంతి కమిటీ మీటింగ్ నిర్వహించబడుతుంది. మండల ఎంఆర్ఓ, ఎంపీడీవో, మునగాల సీఐ, అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు హాజరవుతున్నట్లు చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రతి విగ్రహ కమిటీ మీటింగ్‌కు హాజరుకావాలన్నారు.

కోదాడ



వార్త

# దోమలు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలి

నడిగూడెం,సెప్టెంబర్11, (ప్రభాతవార్త :



మండలంలో వివిధ గ్రామాలలో దోమలు వ్యాప్తి చెందకుండా పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న అన్నారు. స్థానికంగా పలు వసతి గృహాలలో బుధవారం దోమల నివారణ మందులను పిచ్చికారి చేయగా ...ఆమె పరిశీలించారు. వర్షాలు కురుస్తుండడంతో దోమల తీవ్రత ఎక్కువైనందున స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. గ్రామాల్లో వైద్యశిబిరాలను నిర్వహించి ఉచితంగా మందులను అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖానా వైద్యాధికారి హరినాథ్, కృష్ణమూర్తి, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# వృత్తిపట్ల అంకితభావం ఉండాలి

నడిగూడెం,సెప్టెంబర్11, (ప్రభాతవార్త :



ఉద్యోగులు వృత్తిపట్ల నిబద్ధత అంకితభావం ఉండాలని శ్రమించి పనిచేస్తున్న ఉద్యోగులకు ఎప్పుడు గుర్తింపు ఉంటుందని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయ్‌నాయక్ అన్నారు. బుధవారం కళాశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్ళిన లెక్చరర్లు పిచ్చిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శాంతయ్య, ఉప్పలయ్య, అన్వేష్, రజియ, చారిలకు వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ... పనిచేసిన కాలంలో కళాశాల అభివృద్ధికి ఎంతగానో సహ కరించారని అన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. వారి సేవలను గుర్తు చేశారు. సర్వీసు కాలంలో పనిచేసిన వారందరికి వీడ్కోలు సన్మాన గ్రహీతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు జానిపాషా, శ్రీధర్, కృష్ణ, మహేష్, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, ఉపేందర్, శ్రీనివాసరావు, రజిత, సుజాత, నాగరాజు, జ్యోతిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన డిఎంహెచ్ఓ



**కోదాడ ప్రభాతవార్త:** అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల వరద ప్రభావిత ప్రాంతాలైన కిష్టాపురం గొండ్రియాల, చిమిర్యాల గ్రామాలను సూర్యాపేట డిఎంహెచ్ కోటాచలం బుధవారం సందర్శించి మెడికల్ క్యాంపులో పనితీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్నటువంటి అనారోగ్య బారిన పాడిన ప్రజలకు తగు చికిత్స అందించాలని సిబ్బందికి ఆదేశించారు. వారి వెంట డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ నిరంజన్, సూపర్వైజర్ ఎస్.ఉపేందర్, యాతాకుల మధుబాబు, సృజన, స్వాతి, శాంతకుమారి, కృష్ణ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి పవర్ స్టేషన్‌లో కాపర్ దొంగల అరెస్ట్

రూ.26లక్షల నగదు, 2 క్యాంపర్ వాహనాలు స్వాధీనం

-వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త





నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామ శివారులో నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్(వైటిపిఎస్)లో కాపర్ దొంగతనానికి పాల్పడుతున్న దొంగల ముఠాను బుధవారం పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ వెల్లడించిన వివరాలు ప్రకారం దామరచర్ల మండలం వీర్లపాలెం శివారులో నిర్మిస్తున్న యాదాద్రిథర్మల్ పవర్‌స్టేషన్ నిర్మాణ సంస్థ అయిన బిహెచ్ఇఎల్ కంపెనీకి చెందిన స్టోర్‌యార్డు నుండి గత కొంతకాలంగా కంపెనీ పరిసర గ్రామాలకు చెందిన కొంతమంది కాపర్ వస్తువులను దొంగిలించి తమ మహీంద్రా క్యాంపర్ వాహనంలో మిర్యాలగూడలోని పాత ఇనుప సామాను దూకాణంలో విక్రయిస్తున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు తమ ఆదేశాలతో మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్‌రాజు పర్యవేక్షణలో మిర్యాలగూడ టూటౌన్ సిఐ పి.నాగార్జున, రూరల్ సిఐ కె.వీరబాబు, టూటౌన్ ఎస్ఐ కృష్ణయ్య, వాడపల్లి ఎస్ఐ ఇరుగు రవిలు తమ సిబ్బందితో కలిసి బుధవారం వాహన తనిఖీల్లో భాగంగా మిర్యాలగూడ పట్టణం ఈదులగూడెంలో పగడాల బాలరాజు పాత ఇనుము షాపు వద్ద మాటువేసి నేరస్తులను పట్టుకున్నట్లు తెలిపారు. తాళ్లవీరప్పగూడెం గ్రామానికి చెందిన పెండెం భాస్కర్‌రావు, చెన్నబోయిన నాగయ్య, వీర్లపాలెం శివారులోని సాత్‌తండాకు చెందిన గుగులోతు రఘు, గుగులోతు రాముడు, దుబ్బతండాకు చెందిన కొర్ర శివ, మిర్యాలగూడ పట్టణానికి చెందిన పాత ఇనుపసామాను దుకాణదారులు మేకల శ్రీను, బత్తుల జానకిరాములు, పగడాల బాలరాజులు సెక్యూరిటీ సిబ్బంది లేని సమయంలో అర్ధరాత్రి వైటిపిఎస్‌లోకి అక్రమంగా ప్రవేశించి స్టోర్‌యార్డ్ కాపర్ వస్తువుల్ని గత రెండేళ్లుగా దొంగిలించి తమ క్యాంపర్ వాహనాల ద్వారా మిర్యాలగూడకు తరలించి తమకు పరిచయం ఉన్న పాత ఇనుప సామాను దుకాణాలలో విక్రయించి సొమ్ము చేసుకునే వారన్నారు. వారి వద్ద నుండి రూ.26లక్షల నగదు, రెండు క్యాంపర్ వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిపై మిర్యాలగూడ వన్, టూటౌన్ స్టేషన్‌లతో పాటు వాడపల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. చాకచక్యంగా దొంగ తనాలకు పాల్పడే సభ్యుల ముఠాను అరెస్ట్ చేసిన మిర్యాలగూడ టూటౌన్ సిఐ నాగార్జున, రూరల్ సిఐ వీరబాబు, సిసిఎస్ సిఐ జితేందర్‌రెడ్డి, సిబ్బంది హెడ్‌కానిస్టేబుల్ విష్ణువర్ధనగిరి, పుప్పాల గిరి, వహీద్‌షాపాలతోపాటు టూటౌన్, వాడపల్లి సిబ్బందిని అభినందించారు.

## లారీ పైనుండి జారిపడి క్లీనర్ మృతి

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు లారీ పైనుండి జారిపడి క్లీనర్ మృతి చెందిన సంఘటన హుజూర్‌నగర్ పరిధిలో జరిగింది. హుజూర్‌నగర్ ఎస్ఐ జి.ముత్తయ్య తెలిపిన వివరాలప్రకారం జాటోతు నెహ్రూ అనే వ్యక్తి తమ్ముడైన జాటోతు శరత్‌బాబు నడుపుతున్న టిఎస్ 08యుకె 1465 నెంబర్ గల లారీపై 20రోజులుగా పని చేస్తున్నాడన్నారు. ఈనెల 10న సిమెంట్ లోడు నిమిత్తం హైదరాబాద్ నుండి మేళ్లచెరువు వెళుతున్న లారీ హుజూర్‌నగర్ సమీపంలోని ఫణిగిరి గట్టు వద్ద మేళ్లచెరువు బైపాస్ సమీపంలోకి రాగానే తాను కూర్చునే దగ్గర ఉండే లారీ డోర్ వేసే క్రమంలో జారి లారీ కిందపడగా లారీ ఎక్కడంతో తలఛిద్రమై అక్కడికక్కడే చనిపోవడం జరిగి ందని తెలిపారు. మృతుని తండ్రి జాటోతు హనుమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గర్భిణీలు సమతుల పోషకాహారం తీసుకోవాలి



**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 11:** గర్భిణీ స్త్రీలు తప్పని సరిగా సమతుల పోషకాహారాన్ని తీసుకోవాలని హాలియా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి జిల్లా అధికారిని డీడబ్ల్యూవో సక్కుబాయి అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో పోషణ సందర్భంగా సీడీపీవో ఉదయశ్రీ అధ్యక్షతన అంగన్‌వాడీ టీచర్లకు, గర్భిణీలకు, బాలింతల తల్లులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గర్భిణీ ప్రసవం వరకు 12 నుంచి 14 కేజీల వరకు బరువు పెరగాలని, ప్రభుత్వ ఆస్పత్రిల్లోనే డెలివరీలు జరిగేలా అంగన్‌వాడీ టీచర్లు ప్రోత్సహించాలని, గర్భవతి ఖచ్చితంగా నాలుగు హెల్త్ చెకప్‌లను చేయించుకోవాలన్నారు. రక్త పరీక్షలను కిశోర బాలికలకు నిర్వహించి ఐరన్ లోపం ఉన్న పిల్లలకు ఐఎఫ్ఏ టాబ్లెట్స్ సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలు, పప్పు ధాన్యాలు, ఆకు కూరలు పండ్లు, పిండి పదార్థాలు తీసుకుంటే ఐరన్ లోపం నివారించవచ్చన్నారు. అనంతరం గర్భవతులకు శ్రీమంతాలు, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసనాలు, అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జయశ్రీ, పీహెచ్‌సీ డాక్టర్ రామకృష్ణ, ఏసీడీపీవో సువర్ణ, టీసీ పవన్, సూపర్‌వైజర్స్ రమాదేవి, సరిత, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణీలు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ పోరాటాన్ని పాఠ్యాంశం లో చేర్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల దాష్టీకాలు ఓ వైపు జమీందార్ల దుర్మార్గాలు మరోవైపు దారుణమైన బతుకుల నుంచి బయటపడేందుకు పుట్టిన ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటం అని దీనికి గుండ్రాంపల్లిలోని అమరవీరుల స్మారక స్థూపమే సజీవ సాక్ష్యం అని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 76 వార్షికోత్సవాలను పురస్కరించుకొని సిపిఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని చారిత్రాత్మకమైన మృతవీరుల స్మారక స్థూపం వద్ద పూలమాలలు వేసినివాళులర్పించారు. అనంతరం వారోత్సవాల జెండాను ఎగరవేసి ఉత్సవాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ ముస్లిం పోరాటంగా మత ఘర్షణలను తీసుకొచ్చే విధంగా మతోన్మాద బిజెపి ప్రయత్నిస్తుందని ఆయన విమర్శించారు. సాయుధ పోరాటం ద్వారా పదివేల గ్రామాలను విముక్తి చేసి లక్షలాది ఎకరాలు భూములను పేదలకు పంపిణీ చేసిన ఘన చరిత్ర కమ్యూనిస్టులకు మాత్రమే ఉన్నదన్నారు. అనంతరం గ్రామ సిపిఐ సీనియర్ నాయకులు బొడిగె బక్కశెట్టి, మిద్దెల బుచ్చమ్మలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జి



లొడంగి శ్రవణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.అంజనాచారి, పబ్బు వీరస్వామి, బల్గూరి నరసింహ, వెంకటేశ్వర్లు, గురిజ రామచంద్రం, నల్లరాజు రామలింగయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు చలం పాండురంగారావు, గీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి బొడిగె సైదులు, సిపిఐ మండల కార్యదర్శులు ఎండి అక్బర్, పెండ్యాల శంకర్, చాపల శ్రీనివాస్, నల్లరాజు సతీష్, జిల్లా కమిటీ సభ్యులు సురిగి చలపతి, గ్రామశాఖ కార్యదర్శి జిల్లా సత్యం నాయకులు జిల్లా లక్ష్మయ్య, కేతరాజు అంజయ్య, సీమ అంజయ్య, జిల్లా యాదయ్య, బొబ్బల శంకర్‌రెడ్డి, సర్గాల అశోక్, సీమ వెంకటేష్, షేక్ షరీఫ్, బల్గూరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధీరత్వానికి ప్రతీక చాకలి ఐలమ్మ

రజక సంఘం నాయకుడు రుద్రారపు లక్ష్మయ్య



**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** మహిళా శక్తికి, బహుజన ధీరత్వానికి ప్రతీక వీర వనిత చాకలి (చిట్యాల) ఐలమ్మ అని ఆమె త్యాగం, ధైర్యం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని రజక సంఘం నాయకుడు రుద్రారపు లక్ష్మయ్య కొనియాడారు. సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆసంఘం నాయకులతో కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ భూమి, భుక్తి, నిరంకుశ పాలన నుంచి విముక్తి కోసం జరిగిన పోరాటంలో ఐలమ్మ సాగించిన సాయుధ పోరాట ఆమె ధైర్య సాహసాలకు నిదర్శనమన్నారు. ఆమె పోరాట స్ఫూర్తి అందరికి ఆదర్శమన్నారు. రజాకార్ల అరాచకాలకు, దొరల నిరంకుశత్వ పాలనకు వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన ఉద్యమాన్ని గుర్తుచేసుకున్నారు. తన మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో గుబులు పుట్టించిందని చరిత్రను వివరించారు. ఐలమ్మ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రుద్రారపు శ్రీను, రజక సంఘంనాయకులు రుద్రారపు శంకరయ్య, రుద్రారపు వెంకన్న, ఎల్లయ్య, భిక్షం, మహేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విఘ్ననాధుని నవరాత్రి ఉత్సవాలు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త



విఘ్నవినాయకుడు ఏకదంతుని నవరాత్రి ఉత్సవాలు మండల మంతటా ఘనంగా నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో స్థానిక వాసవీభవన్‌లో వినాయ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడుతున్నాయి.ప్రతి రోజు ఉదయం సాయంత్రం ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో పూజాకార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించి తమ భక్తిని చాటుకుంటున్నారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు పాల్వాయి భాస్కర్‌రావు మాట్లాడుతూ దేశ స్వతంత్రసంగ్రామంలో ప్రజలను ఏకతాటిపై చేర్చి హిదుత్వాన్ని రక్షించడం మరియు ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి వినాయ నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు అలనాటి ఉద్యమ వీరులు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ , ఆయన స్ఫూర్తిని కొనసాగిస్తూ ఆర్యవైశ్యులంతా కలిసి ఒకే చోట నవరాత్రి ఉత్సవాలను జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు.కార్యక్రమంలో మండల, పట్టణ ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి ప్రార్థనలు చేశారు.ప్రతి రోజు వివిధ కీర్తనలు, నామాలను స్మరిస్తూ , భక్తి గీతాలను ఆలపిస్తూ ఆధ్యాత్మిక వాతావరణంలో అనుభూతి చెందారు.

## ఖాతాదారుల సంక్షేమానికి బ్యాంకు కృషి

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 11:



ఖాతాదారుల సంక్షేమం, వివిధ రకాల సేవలను అందించడానికి బ్యాంకు కృషి చేస్తుందని పోచంపల్లి బ్యాంక్ మేనేజర్ కెవిఎస్ కుమార్ అన్నారు. బుధవారం చనిపోయిన ఖాతాదారుని కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల చెక్కును అందజేస్తూ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో అన్ని వర్గాల ఖాతాదారులకు బ్యాంక్ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని డిపాజిట్లపై అధిక వడ్డీ, వివిధ రకాల రుణాలను ఖాతాదారులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జంగయ్య, బ్యాంక్ సిబ్బంది చారి, రవీందర్‌రెడ్డి, షాహీన్, వెంకన్న, పవన్, సైదులు తదితరులు పాల్గొన్నారు.




## పదవి విరమణ మహోత్సవ కార్యక్రమం

**మునుగోడు,11సెప్టెంబర్,(ప్రభాతవార్త):** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పలివెలలో స్కూల్ అసిస్టెంట్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్యామల ,అసుంత పదవి విరమణ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాటి శ్రీనివాసులు అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి కుకుట్ల నర్సింహ హాజరై మాట్లాడుతూ శ్యామల,అసుంత గత 40 సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలుగా నిజాయితీ నిబద్ధతతో పని చేసి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో తనదైన పాత్ర పోషించారని ,అందరిలో మంచి పేరు సంపాదించుకుని నేడు పదవి విరమణ పొందడం శుభ పరిణామం అని వారి సేవలను కొని యాడారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాటి శ్రీనివాసులు మాట్లాడుతూ కాలంలో తమ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్రం బోధించి ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేశారని



తెలిపారు.ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా తెలుగు ఉపాధ్యాయుడు గేర నరసింహ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు మహమ్మద్ రఫీ,పెరిక నర్సయ్య,ఉయ్యాల యాదయ్య,కారింగు దత్తేశ్వర్, వెంకటేశ్వర్లు, విలియం రాజు, క్రిష్ణనరసయ్య,లింగమ్మ, అంజిలమ్మ, అంజయ్య,సావిత్రమ్మ, మాజీ ఎస్ఎంసి చైర్మన్ పూల వెంకటేశం,విద్యార్థులు, పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

**...గోవిందు యాదగిరి**



**చింతపల్లి,11సెప్టెంబర్,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని,భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు,అయ్యప్ప గురుస్వామి గోవిందు యాదగిరి అన్నారు. చింతపల్లి మండల వ్యాప్తంగా గణేష్ గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.మండల కేంద్రంలోని బిసి కాలనీ గుణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధునికి బుధవారం గోవిందు యాదగిరి దంపతులతోపాటు గోవిందు నారయ్య భారతమ్మ,రఘు స్నేహ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా గోవిందు యాదగిరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని,నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు.ప్రజలందరూ భక్తి భావంతో పూజలు జరుపు కోవాలని కోరారు. అదేవిధంగా వినాయకచవితి ఉత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా శాంతియుత వాతావరణంలో ప్రజలంతా పూజలు చేసుకోవాలని అన్నారు.విఘ్నాలు తొలగించే వినాయకుడి కృప మండల ప్రజలందరిపై ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పశు సంపద వృద్ధి చెందాలని ,ప్రజలు ఆయురా రోగ్యాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజి కాలనీ గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయి

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** గణేష్ ఉత్సవాలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని హైవే 9, శ్రీలక్ష్మిదేవమ్మ మారెమ్మ కాలనీల్లో, పెద్దకాపర్తి గ్రామంలోని శాంతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాలలో కొలువు దీరిన గణనాథులను ఆయన పార్టీ నాయకులతో కలిసి దర్శించుకొని, భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి కరుణకటాక్షాలతో ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం మండపాల నిర్వాహకులు, హైవే 9 ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చెరుకు రామలింగం, మాజీ వార్డు సభ్యులు అంబాల ప్రవీణ్ కుమార్‌లు ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి



లక్ష్మీనరసింహ, గ్రామశాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్ కుమార్‌గౌడ్, నీలకంఠం లింగస్వామి, మాజీ వైస్ ఎంపిపి బండ కిష్టయ్య, సింగిల్‌విండో డైరక్టర్ దోర్నాల రామచంద్రయ్య, సీనియర్ నాయకులు బండ అంజయ్య, అన్నెబోయిన కృష్ణ, దేవాలయ మాజీ చైర్మన్ గోపగోని నర్సింహగౌడ్, మాజీ వార్డు సభ్యుడు బొడిగె బాలరాజు గౌడ్, రైబస మాజీ అధ్యక్షుడు బీమిడి చిన్న వెంకటరెడ్డి, నాయకులు నాగరాజు, గుండెబోయిన రాజు, హరీష్, విఘ్నేష్, మిద్దెల మధు, కాసర్ల రాజు, కురుమతి లింగస్వామి, చెరుకు రవికాంత్, నిర్వాహకులు శివ, నవీన్, కిరణ్, సాయి, శేఖర్, పవన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శౌర్య యాత్రను విజయవంతం చేయండి

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త):** వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని పురస్కరించుకుని ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొని అమరులైన అమరవీరులను స్మరించుకుంటూ పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తూ ఉద్యమ పల్లెల్ని, యోధుల సమాధులను సందర్శించుకుంటూ పోరాట యోధుల ఆశయాలను నెమరవేసుకుంటూ ప్రజానాట్యమండలి నిర్వహిస్తున్న శౌర్య యాత్రను జయప్రదం చేయాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్‌లు కోరారు.ఈ నెల 3 నుండి 17 వరకు నిర్వహిస్తున్న యాత్రకు సంబంధించిన కరపత్రాన్ని బుధవారం నార్కట్‌పల్లిలో ఆవిష్కరించి మాట్లాడారు.కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, మండల కమిటి సభ్యులు చింతపల్లి బయ్యన్న, దండు రవి, కొప్పు శ్రవణ్, అశోక్, నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారికి ఆర్థిక సహాయం అందించిన ఆపద్భాంధవ్

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త** రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన చిన్నారికి వచ్చిన ఆరోగ్యసంబంధిత ఆపదకు స్పందించిన ఆపద్బాంధవ్ ఫౌండేషన్ సభ్యులు ఆపన్న



హస్తాన్ని అందించారు.నకిరేకల్ మండలం పాలెం గ్రామానికి చెందిన కల్లెపల్లి దశరథ రాములు 2 సంవత్సరాల కుమార్తె హిరణ్య శ్రీ కి కిడ్నీవద్ద గడ్డ అయి బాధపడుతూ ఉంది.ఆమెకు చికిత్స చేస్తున్న కిమ్స్ ఆస్పత్రి వైద్యులు ఆపరేషన్‌కు ఆరు లక్షలు ఖర్చు అవుతుందని తెలపగా దశరథ రాములు చిక్కుతోచని స్థితిలో ఆపద్బాంధవ్ ఫౌండేషన్‌ను సంప్రదించగా వారికి ధైర్యం చెబుతూ దాతల కొరకు ప్రయత్నిస్తామని తెలిపారు.తక్షణ సహాయంగా రూ.20 వేలు నార్కట్‌పల్లి ఎస్సై క్రాంతి కుమార్ చేతుల మీదుగా వారికి అందజేశారు ఫౌండేషన్ పంజాల శశికుమార్.మనసున్న దాతలు ముందుకు వచ్చి చిన్నారి ఆపరేషన్‌కు సహకరించాలని కోరారు.కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పొట్టపంగి గణేష్, దూదిమెట్ల సాయి, మేడి సురేష్, రిషి, కార్తీక్, వివ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం

**మునుగోడు,11సెప్టెంబర్,(ప్రభాతవార్త):** మునుగోడు మండల కేంద్రం లోని గ్రంథాలయం ప్రక్కన వరసిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద 5వ రోజు బుధవారం కమిటీ ఆధ్వర్యం లో అన్నదాన కార్య క్రమం నిర్వహించారు.మాజీ సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు, ఉజ్వల రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ చైర్మన్ బొడ్డు నాగరాజు గౌడ్‌లు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి సభ్యులు జంపాల మారయ్య, ముత్తయ్య,లింగస్వామి, దోమలపల్లి నర్సింహ, శ్రీను, మునుగోటి లింగస్వామి,ప్రసాద్,శంకర్‌రెడ్డి,అర్చకులు మునగాల శ్రీనివాస్‌చారి,భక్తులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**చండూరు,11సెప్టెంబర్,(ప్రభాతవార్త):**



చండూరు పట్టణంలో గల అయ్యప్ప నగర్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో గల గణనాధునికి కారింగు ఆంజ నేయులు, సునీత దంపతులు బుధవారం ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకన్న యాదవ్,బోయపల్లి హనుమంతు గౌడ్,అయ్యప్ప నగర్ అధ్యక్షుడు నలపరాజు సతీష్,సరికొండ వెంకన్న,వన్నాల లింగయ్య,భీమనపల్లి శేఖర్,బుచ్చుల ప్రవీణ్,భూతరాజు దశరథ,గురజాల దానయ్య,నర్సింగ్ నరసింహగౌడ్,కోయగూర అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే ఆరోగ్యకర సమాజం సాధ్యం

**...అంగన్వాడీ సూపర్వైజర్ సుజాత**

**చండూరురూరల్,11సెప్టెంబర్,ప్రభాతవార్త:** గర్భిణీలు, బాలింతలు, మహిళలు క్రమం తప్పకుండా పోషకాహారం తీసుకొని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని అంగన్వాడీ సూపర్వైజర్ సుజాత అన్నారు.బుధవారం మండల పరిధిలోని కస్తాల గ్రామంలో అంగన్వాడి కేంద్రం 2లో ఘనంగా పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ వర్షాకాలం సీజన్‌లో వ్యాధులపట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. దోమల నివారణకు వ్యక్తిగతంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలన్నారు. మహిళలు బయటి పదార్థాలు సాధ్యమైనంత వరకు వాడకపోవడం మంచిదని సూచించారు.అనంతరం అంగన్వాడి కేంద్రంలో గల గర్భిణీలకు,బాలింతలకు పోషకాహారం అందించారు.ఈ కార్య క్రమంలో అంగన్వాడీ టీచర్లు బి.కళ్యాణి, ఎం.పద్మ, వి.నాగమణి, జి.మంగమ్మ, ఆశ వర్కర్లు పద్మ,సుమలత,ఏఎన్ఎం లక్ష్మి,ఎంఎల్‌హెచ్‌పి స్వాతి,గర్భిణీ స్త్రీలు,బాలింతలు,చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పట్ల హర్షం

**చిట్యాల, సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త):**



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మహిళల చైతన్యానికి ప్రతీగా నిలిచి గడీలలో గడ్డి మొలవాలని నినాదించినటువంటి గొప్ప నాయకురాలు చాకలి ఐలమ్మ పేరును కోఠి మహిళా యూనివర్సిటీకి ప్రకటించడం పట్ల ఎమ్మార్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాది హర్షం వ్యక్తం చేశారు. రవీంద్రభారతిలో జరిగినటువంటి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలు సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మహిళా కమిషన్ సభ్యురాలిగా చాకలి ఐలమ్మ మనువరాలు శేతాను నియమించడంపై ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే వీరేశం చిత్రపటానికి పాలాభిషేకం

**చిట్యాల, సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త):**



గత 20ఏళ్ళుగా సాగునీటి కోసం ఇబ్బంది పడుతున్న రైతుల కల సహకార మైనందునకు మున్సి పాలిటీ పరిధిలోని శివనేనిగూడెంకు ధర్మారెడ్డిపల్లి కాల్వ నీళ్ళు వచ్చిన సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటానికి గ్రామ రైతులు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే వేముల వీరేశం తన సొంత నిధులతో హిటాచి ఏర్పాటు చేసి అసంపూర్తిగా ఉన్న కాల్వ పనులను పూర్తి చేసి శివనేనిగూడెం గ్రామంలోని చెరువులో నీళ్ళు వచ్చేలా కృషి చేశారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలుపుకున్నందుకు గ్రామస్తులు, రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు గుండాల యాదయ్య, కన్నెబోయిన కృష్ణ, కన్నెబోయిన మల్లేష్, బొబ్బల రాజిరెడ్డి, సైదులు రెడ్డి, కన్నెబోయిన లింగయ్య, నూతి శ్రీహరి, కన్నెబోయిన చిన్నకృష్ణ, రెముడాల సత్తయ్య, కాంగ్రెస్ నాయకులు మల్లెబోయిన మల్లేష్, దాదే ఉపేందర్‌రెడ్డి, రెముడాల సైదులు, మెల శంకర్, రుద్రవరం రవిందర్, రెముడాల నర్సింహా, రుద్రవరం యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఆటల పోటీలు

**చిట్యాల, సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త):**



మండల స్థాయి హెచ్ఎఫ్ పోటీలు అండర్ 14, 17 విభాగాల్లో బాలబాలికలకు కబడ్డీ, వాలీబాల్ పోటీలను బుధవారం చిట్యాల పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. మండల విద్యాధికారి కె. నరసింహ ప్రారంభించారు. ఈ పోటీలలో మండలంలోని పాఠశాలకు చెందిన 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్ 14 బాలికల విభాగంలో జెడ్‌పిహెచ్ఎస్ చిట్యాల విద్యార్థులు చాంపియన్‌షిప్ సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి తెలిపారు. బ్రహ్మయ్య, కోణం శ్రీనివాస్, జానకి, మాధవి, శ్రీదేవి, గఫార్, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితురాలి కుటుబానికి ఆర్థిక సహాయం అందజేత

**రామన్నపేట, సెప్టెంబరు॥ ప్రభాతవార్త** భర్త మరణానంతరం ఇబ్బందుల్లోకి వెళ్లిన తోటి స్నేహితురాలి కుటంబానికి ఆమె స్నేహితులు బుదవారం ఆర్థిక సహాయాన్ని అందించారు. మండలంలోని బోగారం గ్రామానికి చెందిన గుర్రం పారిజాత భర్త నరెందర్ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందగా సమాచారం తెలుసుకున్న పారిజాత చిన్ననాటి స్నేహితులు బాదిత స్నేహితు రాలికి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా కాంగ్రేస్ పార్టీ మహిళా మండల అద్యక్షురాలు గాదె శోభారాణి మాట్లాడుతూ పారిజాత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్య క్రమంలో గోగు ఝాన్సిరాణి, రాపోలు హేమలత, కూరెళ్ల నవనీతలు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన జీవనం

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త):**



ఆరోగ్యవంతమైన జీవనానికి పోషకాహారం ఎంతగానో దోహద పడు తుందని ఐసిడిఎస్, ఆరోగ్య సూపర్వైజర్లు ఎన్. సునీత, శ్యామల పేర్కొన్నారు. బుధవారం చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతా, శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణేలక్ష్యంగా పని చేయాలన్నారు. ఎక్కువగా మహిళలు, కిశోర బాలికలు రక్తహీనతకు గురవుతుంటారని నివారణకు హిమో గ్లోబిన్, రక్తశుద్ధి కోసం ఐరన్ మాత్రలు ఉపయోగించాలన్నారు. అందుబాటు ధరలో లభించే కూరగాయలు తృణ ధాన్యాలతో తక్కువ ఖర్చుతో తయారయ్యేలా ఆహార పదార్థాలను తయారు చేసుకోవాలన్నారు. చిరుధాన్యాల్లో ఎక్కువ పోషకాలు లభిస్తాయన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే బాలామృతంలో విలువైన పోషకాలుంటాయని వివరించారు. ఈ సందర్భంగా వివిధ పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు తయారు చేసి ప్రదర్శించారు. అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పార్వతీ, ఇంచార్జి హెచ్ఎం వెంకట్‌రెడ్డి, అంగన్వాడీ టీచర్లు మండలోజు లక్ష్మమ్మ, బండమీది శమంత, రాచకొండ కళమ్మ, ఆశా కార్యకర్తలు నమ్మూల మంగమ్మ, బుస్సు శంకరమ్మ, చెరుకుపల్లి లక్ష్మీదేవమ్మ, ఆయాలు అమరావతి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన దైద రవీందర్


**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త):**



చిట్యాల మండలంలోని చిన్నకాపర్తికి గ్రామానికి చెందిన వడ్డేపల్లి సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దైద రవీందర్ మృతుడి నివాసానికి వెళ్ళి సైదులు చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించారు. మృతుడి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. మృతుడి కుమారుడు, కుమార్తె ఉన్నత చదువులకు ఆర్థిక భరోసా ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్నగౌడ్, నాయకులు నందిపాటి మహేష్, చుక్క గణేష్, మామిడి నగేష్‌గౌడ్, దేశపాక శ్రవణ్, చొల్లేటి సాయిరాం, మామిళ్ళ దానయ్య, కట్టెల లింగస్వామి, బొజ్జ శంకరయ్య, ఎర్ర వెంకటేష్, కొత్త నాగరాజు, బోయపల్లి వెంకన్న, వరికుప్పల ఎల్లయ్య, చిలువేరు మల్లికార్జున, షేక్ బాబు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన పార్టీ నాయకులు

**చిట్యాల, సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త):**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఎస్సీ విభాగం జిల్లా నాయకులు బోద స్వామిలు బుధవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. గద్దపాటి రమేష్, మేడి శ్రీను, మహేష్ తదితరులున్నారు.




## పోషకాహారంతోనే రోగాలు దూరం

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త):**



పోషక విలువలు కలిగిన ఆహారంతో రోగనిరోధక శక్తి పెరుగుతుందని ఎలాంటి ఆరోగ్య సమస్యలు దరి చేరవని ఎఎన్ఎం అండాలు అన్నారు. చిట్యాల మండలంపెద్దకాపర్తి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం పోషణమాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పోషకాహారం గురించి బాలింతలు, కిశోర బాలికలు, గర్భిణీ లకు ఆమె అవగాహన కల్పించారు. ఆకుకూరలు, పప్పుదినుసుల్లో ఎక్కువగా పోషకాలు లభిస్తాయన్నారు. రక్తహీనత ఏర్పడకుండా ఐరన్ మాత్రలు వేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సుజాత, గీత, హేమలత, ఆశా కార్యకర్తలు అండాలు, మమత, ఆయాలు సత్యవతి, మమత గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిని సందర్శించిన ఆరోగ్య సంస్థ కన్సల్టెన్సీ సభ్యులు

**చిట్యాల, సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త):**



చిట్యాల పట్టణంలోని పిహెచ్‌సి ని బుధవారం ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెన్సీ సభ్యులు డాక్టర్ అనూష, డాక్టర్ డేవిడ్‌లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో జరుగుతున్న ఇమ్యునైజేషన్ ప్రక్రియను వారు పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించి, ఆసుపత్రికి వచ్చే రోగుల వివరాలను, మందుల సరఫరా, ఆసుపత్రి రోగులకు అందుతున్న సేవలను, ఆసుపత్రిలోని సిబ్బంది వివరాలు, సమస్యలను వారు వైద్య సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ ఎస్.పద్మ, ఎస్ఓపి క్రిష్ణ, విసిఎం ఉదయరాజు, వైద్యాధికారి డాక్టర్ వెంక టేశం, సిహెచ్ఓ నర్సింగరావు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి

**రామన్నపేట, సెప్టెంబరు॥ ప్రభాతవార్త** విద్యుత్ ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని 1104 యూనియన్ చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు అల్లె రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. విద్యుత్ శాఖలో పనిచేస్తూ రిటైర్ అయిన లైన్మెన్ దావుల మల్లయ్య సన్మాన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్య క్రమంలో సంఘం డివిజన్ కార్యదర్శి జి.సోమేశ్వర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, తిరుమలయ్య, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



# ఆహార వీధి వ్యాపారులంతా నాణ్యమైన ఆహారాన్ని, పరిశుభ్రతను పాటించాలి

నల్గొండ జోనల్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** నేషనల్ అసోషియేషన్ ఆఫ్ స్ట్రీట్ ఫుడ్ వండర్స్ ఆఫ్ ఇండియా నాస్తి మరియు నెస్లీ సంస్థ వారు ఫుడ్ సేఫ్టీ డిపార్ట్ మెంట్‌తో అనుసంధానమై నల్గొండ మున్సిపాలిటీ పరిధిలోని వీధి ఆహార వ్యాపారస్తులకు బుధవారం నల్గొండ మున్సిపాలిటీ ఆఫీస్‌లో ఆహార నాణ్యత ప్రమాణాలపై సుచి శుభ్రత గురించి ఆహార వీధి వ్యాపారులకు శిక్షణ నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నల్గొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు ఆహార వీధి వ్యాపారులంతా నాణ్యమైన ఆహారాన్ని మరియు పరిశుభ్రతను పాటించాల్సిందిగా తెలియజేశారు. వీధి వ్యాపారులంతా ఎస్ఎస్ఏ రిజిస్ట్రేషన్‌ని తప్పనిసరిగా పొందవలసిందిగా కోరారు. అనంతరం నల్గొండ జోనల్ ఫుడ్ ఇన్స్‌ఫెక్టర్ వి.జ్యోతిర్మయి, యాదాద్రి గెజిటెడ్ ఫుడ్ ఇన్స్‌ఫెక్టర్




ధర్మేందర్ పాల, నల్గొండ జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి, మెప్మా పిడి కరుణాకర్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్‌తో కలిసి ఆహార ప్రమాణాలకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేసి వీధి వ్యాపారులంతా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో 130 మంది ఆహార వీధి వ్యాపారస్తులకు ఫుడ్ సేఫ్టీ సూపర్‌వైజర్ సర్టిఫికెట్ అందజేయడం జరిగింది.




## దైవభక్తితో మానసిక ప్రశాంతత

మాజీ జడ్పీటిసి మాద యాదగిరి

**కట్టంగూర్, సెప్టెంబర్ ll,ప్రభాతవార్త** దైవభక్తితోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని మాజీ జడ్పీటిసి మాద యాదగిరి పేర్కొన్నారు. మంగళవారం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇందిరమ్మ కాలనీయందు ఛత్రపతిశివాజీ యూత్ ఆధ్వర్యంలో గణేషుని విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాద యాదగిరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగి వుండాలన్నారు. ఈకార్యక్రమంలో



మాజీ ఎంపిటిసి అయితగోని ఝాన్సీ నర్సింహగౌడ్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, గోశిక అంజన్‌కుమార్, బుచ్చాల వెంకన్న, పోగుల చంద్రయ్య, కొంపెల్లి యాదయ్యగౌడ్, రెడ్డిపల్లి వీరస్వామి, గాదగోని వెంకన్నగౌడ్, మేకల వీరాలాల్, కొంపెల్లి సైదులు, కానుగు శ్రీను, బూరుగు శ్రీను, ఐతగోని సైదులుగౌడ్, బద్దం బిక్షం, మాద సైదులు, మద్దెల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# I8వ వార్డు సమస్యలపై మంత్రి కోమటిరెడ్డికి విజ్ఞప్తి

-పరిష్కారానికి హామీ ఇచ్చిన మంత్రి

-పీఏసీఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు



**నల్లగొండ, సెప్టెంబరు ll ప్రభాతవార్త:** పట్టణంలోని స్థానిక 18వ వార్డులో నెలకొన్న పలు సమస్యలపై బుధవారం పీఏసీఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు ఆధ్వర్యంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని బుధవారం హైదరాబాద్‌లో వారి నివాసంలో వార్డు సభ్యులతో కలిశారు. ఈ సందర్భంగా 18వ వార్డు, అలివేలు మంగాపురం కాలనీలో ఉన్నటు వంటి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు మొదలగు సమస్యలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకవెళ్లారు. అందుకు మంత్రి కోమటిరెడ్డి సానుకూలంగా స్పందించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లను పూర్తి చేసి వార్డును పూర్తి దశలో అభివృద్ధి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పీఏసీఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, అలివేలు మంగాపురం కాలనీ, అధ్యక్షులు దండా వెంకటరామిరెడ్డి, జనరల్ సెక్రటరీ చనగోని ముత్తయ్య గౌడ్, వైస్ ప్రసిడెంట్ గుండపనేని కిషన్‌రావు, రేణుక ఎల్లమ్మ, గుడి మాజీ చైర్మన్ ప్రెసిడెంట్ వుగ్గె పులేందర్, నాగిళ్ల నరసయ్య తదితర కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పసల మరియా దాస్‌కు నివాళులు

*నకిరేకల్ 11 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం నకిరేకల్ శాఖ అధ్యక్షులు పసల మరియా దాస్ బుధవారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఇతనికి భార్య, కుమారుడు ఉన్నారు. వారికి కమిటీ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు కందాల పాపిరెడ్డి,



పోతుల మల్లయ్య, వంటల రామలింగం, కనుకుల మాయమ్మ, పోతుల రామచంద్రయ్య, పూజర్ల ఉత్తరమ్మ, కందుల సోమయ్య, భావిని లింగయ్య, భిక్షంరెడ్డి, ఆడిటర్ సత్తిరెడ్డి, ప్రచార కార్యదర్శి శివకోటి, కార్యవర్గం వెంకటేశ్వరరావు, ప్రభాకర్, జనార్ధన్‌రెడ్డి, ఇమామ్ తదితరులు పాల్గొని తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం కృషి

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ ll, ప్రభాతవార్త:** అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామంలో దాస్ సేవా సమితి హైదరాబాద్ వారి సహకారంతో రూ. 10లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవనం నిర్మాణ పనులకు ఆయన బుధవారం శంకు స్థాపన చేసి మాట్లాడారు. అంగన్వాడీ ద్వారా గ్రామంలోని బాలింతలకు, గర్భిణీలకు, చిన్న పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో దాస్‌సేవా సమితి అధ్యక్షురాలు గాయత్రిగుప్త, ప్రతినిధి విజిత, మండల విద్యాధికారి కూకుట్ల నర్సింహ, నాయబ్ తహశీల్దార్ విజయ, సిడిపివో లావణ్య, ఏసిడిపివో వెంకటమ్మ, సూపర్వైజర్ సునీత, పంచాయతీ కార్యదర్శి దేశబోయిన మల్లేష్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్‌పార్టీ



మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మినర్సింహ, గ్రామశాఖ అధ్యక్షుడు పాలెం కృష్ణయ్య, మాజీ సర్పంచులు తాటి సరోజ రవీందర్, గడకారి సైదులు, దేశబోయిన మల్లమ్మ, మార్కెట్ కమిటి మాజీ డైరక్టర్ కొండె శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ సుర్వి లింగస్వామి, నాయకులు గుమ్మి కృష్ణారెడ్డి, బండ శేఖర్, ఐతగోని స్వామి, బండ మహేష్, గోలి గణేష్, సుర్వి లింగస్వామి, దేవతల శివ, గోపగోని సురేష్, ప్రధానోపాధ్యాయుడు గరిషె అంజయ్య, అంగన్వాడీ టీచర్లు గడకారి ధనమ్మ, పాలెం హంసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాటమయ్య రక్షణ కిట్లను సద్వినియోగం చేసుకోవాలి

- ఎక్సైంజ్ సీఐ కల్పన



**నిడమనూరు, సెప్టెంబరు ll, ప్రభాతవార్త:** కాటమయ్య రక్షణ కిట్లను గౌడ సోదరులు సద్వినియోగం చేసుకోవాలని ఎక్సైంజ్ సీఐ కల్పన అన్నారు. బుధవారం నిడమనూరు మండలం ఊట్కూరు గ్రామంలో గౌడ సోదరులకు కాటమయ్య కిట్ల శిక్షణ గురించి అమె అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎక్సైంజ్ సీఐ కల్పన మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కాటమయ్య కిట్లను సద్వినియోగం చేసు కోవాలని అమె అన్నారు. టీఎస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. శిక్షణ కోసం ఊట్కూరు గ్రామాన్ని ఎంపిక చేసినందుకు ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డికి కల్లుగీత కార్మికులు ధన్య వాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఊట్కూరు ఎక్స్ సర్పంచ్ నర్సింగ్ విజయ్‌కుమార్‌గౌడ్, నర్సింగ్ శ్రీనయ్య, కేశబోయిన జానయ్య, బొల్లేపల్లి రామయ్య, నర్సింగ్ రవి, ఎక్సైంజ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రైతులను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

**కేతేపల్లి, సెప్టెంబర్ ll,ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత పది



సంవత్సరాలు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ తన పరిపాలనలో రైతులను ఏరోజు రోడ్డు ఎక్కకుండా సకాలంలో కరెంటును విత్తనాలను ఇచ్చి కంటికి రెప్పలా కాపాడుకున్న నాయకుడు కెసిఆర్ అన్నారు. ఈ కాంగ్రెస్ పార్టీ దగాపూరితమైన మాటలతో దొంగ మాటలతో మోసపూరితమైన మాటలతో అధికారంలోకి వచ్చిందన్నారు. రేవంత్‌రెడ్డి తన సొంతగా సోషల్ మీడియాను కొన్ని యూట్యూబ్ చానల్స్‌లో దొంగ ప్రచారాలను చేసి రైతులకు రుణమాఫీ చేస్తానని రైతుబంధు ఇస్తానని చెప్పి రైతులను మోసం చేసిన ఘనత ఈ కాంగ్రెస్ పార్టీకి రేవంత్‌రెడ్డికి దక్కిందన్నారు. కొంతమందిని టార్గెట్ చేసి హైడ్రా మొదలుపెట్టిండు తను అనుకున్న టార్గెట్ పూర్తి అయిన వెంటనే హైడ్రాను బంద్ చేస్తాడని అన్నారు. రేవంత్‌రెడ్డికి పరిపాలన విధానాలపై సలహాలు, సూచనలు చంద్రబాబు ఇచ్చే పరిస్థితిలో రేవంత్‌రెడ్డి ఉండన్నారు.

## నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసిన తక్కెళ్లపాడు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు

*శాలిగౌరారం 11 ప్రభాతవార్త*

నల్గొండ జిల్లా శాలి గౌరారం మండలం తక్కెళ్ల పాడు గ్రామానికి చెందిన డబుల్ బెడ్ రూమ్ లబ్ధి దారులను ఎంపిక చేశారు. కానీ పట్టాలు ఇవ్వడం మరిచారు. పట్టాల పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం కలెక్టర్ కార్యా లయం ముందు ధర్నా



నిర్వహించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే గత సంవత్సరం అక్టోబర్ 9వ తేదిన రెవెన్యూ అధికారుల సమక్షంలో తక్కెళ్లపాడు గ్రామంలో అధికారులు డోర్ టు డోర్ సర్వే చేసి 55 మంది నిరుపేదలను గుర్తించి గ్రామసభ నిర్వహించి గ్రామపంచాయతీ తీర్మానం చేసి 55 మందిలో డ్రా పద్ధతిలో 28 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక జరిగింది. కానీ 11 నెలలు కావస్తున్న వారికి ఇళ్ల పట్టాలను ఇవ్వడం మరిచారు. దీనిపై త్వరగా స్పందించాలని జిల్లా రెవెన్యూ అధికారి రాజ్యలక్ష్మికి వినతిపత్రం అందించారు. దీనిపై త్వరగా స్పందించాలని మాకు న్యాయం చేయాలని మా పట్టాలు మాకు ఇవ్వాలని కోరారు.

# కృష్ణా నది పరివాహక ప్రాంతంలో తగ్గిన వర్షాలు

## సాగర్ గేట్లు మూసివేత

నాగార్జునసాగర్ 11 ప్రభాతవార్త

కృష్ణా నది పరివాహక ప్రాంతంలో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో బుధవారం ఉదయం నుండి నాగార్జునసాగర్ ప్రాజెక్టు జలాశయంలో గణనీయంగా వరద నీరు తగ్గడంతో సాగర్ ప్రాజెక్టు అధికారులు 26 క్రస్ట్ గేట్లను తాత్కాలికంగా మూసివేశారు. గత నెల రోజులుగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా 590 అడుగుల ఎత్తు నుండి పాల నురగ లాంటి జలధార స్పిల్‌వే పై భాగంలో పడి తెల్లటి జలధారలు ఉవ్వెత్తున ఎగిసిపడే దృశ్యాలను తిలకించడానికి పర్యాటకులు, ప్రకృతి ప్రేమికులు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో వచ్చి సందర్శించారు. బుధవారం నాడు సాగర్ డ్యాం గేట్లు మూసివేయడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిగా నిశ్శబ్దంగా మారిపోయింది. గత నెల రోజులుగా నాగార్జునసాగర్‌లో ఎక్కడ చూసిన జల ప్రవాహం వద్ద జన ప్రభంజనం భారీ సంఖ్యలో ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు పర్యాటకులు సందడి చేశారు. ఈరోజు ఉదయం నుంచి సాగర్ పర్యాటక స్థలాల్లో నిశ్శబ్దంగా నాగార్జునసాగర్ బోసిపోయి, సాగర్ పరిసరాలు ఖాళీగా కనిపిస్తుంది. కాగా నాగార్జునసాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు గాను ప్రస్తుతం 589.10 అడుగులుగా ఉంది. గరిష్ఠ స్థాయి నీటిమట్టం 312 టిఎంసిలకు గాను ప్రస్తుతం 309.3558 టిఎంసిలుగా నమోదైంది. రైట్ కెనాల్ ద్వారా 9104 క్యూసెక్కులు, లెఫ్ట్ కెనాల్ ద్వారా 2210 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 29,516 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బిసి ద్వారా 1800 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కాగా శ్రీశైలం జలాశయం నుండి నాగార్జునసాగర్ జలాశయానికి ఇన్‌ఫ్లోగా 43230 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా అంతే పరిమాణంలో టోటల్ ఔట్ లోగా 430 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు సాగర్ ప్రాజెక్టు అధికారులు పేర్కొన్నారు.



# దేశభక్తి ,దేశరక్షణ లక్షణాలను పెంపొందించడమే ఎన్‌సిసి లక్ష్యం

## ..ఆర్మీ కమాండెంట్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి

త్రిపురారం,11సెప్టెంబర్,(ప్రభాతవార్త):



విద్యార్థుల్లో క్రమశిక్షణ,దేశభక్తి ,దేశరక్షణ లక్షణాలను పెంపొందించడమే ఎన్‌సిసి లక్ష్యం అని ఆర్మీ కమాండెంట్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్సీసి ప్రత్యేక శిబిరంలో భాగంగా మండలంలోని కంపసాగర్ ఆదర్శ పాఠశాలలో ఎన్సీసి క్యాడెట్లు వారి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరస్పర గౌరవం,ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం,పరిసరాల పరిశుభ్రత,పారిశుధ్యం, శ్రమదానం ,స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలు అలవర్చుకోవడమే ఎన్సీసిలో విద్యార్థులు నేర్చుకునే అంశాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎం మాధవరావు, సుబేదార్ జగన్నాథం, హరిమిత్‌సింగ్‌లతో ఆపటు ఏఎన్ఓ నగార రవి, ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ గారూ అవినీతి అధికారులను సస్పెండ్ చేయండి

### -అమ్ముడుపోయిన అధికారుల బరతం పట్టండి

### -లంచానికి అక్రమ భూమి పట్టాలు జారీ చేసిన వైనం

### -ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

మోటకొండూర్ ప్రభాతవార్త:





మోటకొండూర్ రెవెన్యూ అధికారులు పూర్తిగా అవినీతికి పాల్పడుతూ, నోటీసులు ఇవ్వకుండా గ్రామంలో లేని రైతుల పేర్లతో నకిలీ పంచనామా పత్రాలు సృష్టించి, సర్వే చేయాల్సిన భూమి ఒకటైతే మరో భూమి సర్వే చేసి తప్పుడు రిజిస్ట్రేషన్‌లు చేస్తూ లక్షల రూపాయలకు కక్కుర్తి పడుతూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని, అవినీతి అధికారులను సస్పెండ్ చేయాలని, తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకున్న దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగేను, యాదగిరిగుట్ట ఏసీపీలను కోరారు. ఆయన బుధవారం మండలంలోని సికిందర్ నగర్‌లో గత కొన్ని సంవత్సరాలుగా వివాదంలో ఉన్న గ్రామపంచాయతీకి సంబంధించిన 532, 533 సర్వే నెంబర్లలో గల భూమిని గ్రామస్తులు, రెవెన్యూ అధికారుల సమక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివాదంలో ఉన్న భూమిని ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని మండిపడ్డారు. ధరణి తప్పుల తడాకాగా ఉండనటానికి సికిందర్ నగర్ భూ సమస్య ఒక ఉదాహరణ అని అన్నారు. అందువల్ల ధరణిని తొలగించి భూమాతగా ప్రభుత్వం తేవడం జరుగుతుందని, మళ్లీ ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చూసుకుంటామని చెప్పడం జరిగిందని, గత నాలుగు సంవత్సరాల నుండి సమస్య క్రియేట్ చేస్తున్నారని, ఇట్టి భూమిని దళారులకు తప్పుడు పాతి రిజిస్ట్రేషన్ చేయవద్దని, తహసీల్దార్‌కు ముందే దరఖాస్తులు సమర్పించినప్పటికీ కావాలని కాసులకు కక్కుర్తి పడి తప్పుడు రిజిస్ట్రేషన్ చేశారని గ్రామస్తులు ఎమ్మెల్యేకు వివరించగా తహసీల్దార్‌ను ఎమ్మెల్యే తీవ్రంగా మందలించారు. మోటకొండూర్ సర్వేయర్, ఆర్ఐ, డిప్యూటీ తహసీల్దార్, తహసీల్దార్ అందరి భాగస్వామ్యంతోనే తప్పుడు రిజిస్ట్రేషన్ చేశారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు రిజిస్ట్రేషన్ చేసిన భూమిని తక్షణమే హోల్డ్‌లో పెట్టాలని, అట్టి భూమిపై ఎవరు కబ్జాకు రాకుండా చూడాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఇట్టి భూమిపై పూర్తిస్థాయిలో విచారణ చేసి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఏసీపీ రమేష్ కుమార్, సీఐ కొండల్ రావు, ఎస్ఐ పాండు, ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నేమ్మాని సుబ్రమాణ్యం, సహాయ కార్యదర్శి భాస్కరుణి రఘునాధరాజు, ఆత్మకూరు మాజీ జెడ్పిటీసీ గంగపురం మల్లేష్, మోటకొండూర్ మాజీ జెడ్పిటీసీ కొంతమోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ పాండురంగం, భూమండ్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, సికిందర్ నగర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయం వద్ద విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు

## -పూజలో పాల్గొన్న మున్సిపల్ కమీషనర్

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



పట్టణంలోని శ్రీ సాయి యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సాయిబాబా ఆలయం వద్ద నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రుల్లో భాగంగా బుధవారం కీర్తిశేషులు వాకిటి లక్ష్మీనరసింహ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమీషనర్ రామానుజుల రెడ్డి చేతుల మీదుగా విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, ఏవి కిరణ్, రచ్చ శ్రీనివాస్, సాయి యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# సంక్షేమ ఫలాలను ప్రజలకు చేర్చడంలో ఉద్యోగుల పాత్ర కీలకం

## -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్

భువనగిరి ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ఫలాలను ప్రజలకు అందించడంలో ఉద్యోగుల పాత్ర గొప్పదని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్ అన్నారు. బుధవారం స్థానిక ఎస్ఎల్ఎన్ ఫంక్షన్ హాల్‌లో ఎలక్షన్ ఆఫీసర్ రామారావు సమక్షంలో జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా జగన్మోహన్ ప్రసాద్, జనరల్ సెక్రటరీగా శ్రీనివాస్, కోశాధికారిగా హరికృష్ణ, ఇతర కార్యవర్గ సభ్యులతో కూడిన సంఘాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, వాటి ఫలాలను ప్రజల లోనికి తీసుకువెళ్లడంలో ఉద్యోగుల పాత్ర అతి గొప్పదని ముఖ్యమైనదని, అలాంటి ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడంలో ఉద్యోగ సంఘాలు తమ వంతు కృషి చేయాలని సూచించారు. నిన్న, మొన్న కురిసిన వర్షాలు, వరదలకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు తమ వంతు విరాళాన్ని అందించడం అభినందనీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రజలకు – ప్రభుత్వానికి మధ్య ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు ఒక వారధిగా పనిచేస్తున్నాయని, అంతేకాకుండా సమస్యల సాధనలో ప్రజలకు సహాయకారిగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల మంది ఉద్యోగులు జేఏసీ రూపంలో ఒక తాటిపై ఉన్నారని, అపరిష్కృతంగా ఉన్న సమస్యలను సామరస్య పూర్వక వాతావరణంలో పరిష్కరించుకుంటామని, ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం అన్ని సంఘాలు కృషి చేస్తున్నాయని, ప్రజలలో భాగస్వామ్యమైన మనం విపత్తుల సమయంలో రాష్ట్ర ప్రభుత్వానికి సహకారం, తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. అవసరమైనప్పుడల్లా అదనంగా పనిచేస్తామని, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుంటామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ఉద్యోగుల సంఘం కోశాధికారి మందడి ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు జగన్, రాష్ట్ర పంచాయతీరాజ్ మినిస్టీరియల్ సర్వీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ వినాయక ఉత్సవాలను భక్తశ్రద్దలతో జరుపుకోవాలి

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, డిసెంబర్ 11 ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్దలతో వినాయక చవితి ఉత్స వాలను జరుపుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారుబుధవారం పట్టణంలోని 25వ వార్డులో ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డితో కలిసి గణేష్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే బిఎల్అర్‌ను ఇంచార్జి జానకీరామ్‌రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, సైదిరెడ్డి, ఉమామహేశ్వర్, యాదగిరి, శ్రీనివాస్, క్రాంతి, రాజు, సురేష్, కమలాకర్‌రెడ్డి, రాపోలు వెంకటేశ్వర్లు, మాధవరెడ్డి, యశ్వంత్, మహేష్, సాయి, అనిల్, పారిజాత, అలుగుబెల్లి వెంకట్, కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా మర్యాలగూడ మండలం అవంతీపురంలోని శ్రీశ్రీదేవి, భూదేవి సమేత, శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి అలయ ప్రాంగణంలోగల వరసిద్ధి వినాయకుని అలయంలో గణనాదుని నవరాత్రి ఉత్స వాల సందర్భంగా బుధవారం బొప్పన రామకోటేశ్వరరావు



దంపతులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఐదవ రోజు జరిగిన పూజా కార్యక్రమం అనంతరం బొప్పన రత్నగిరిరావు అధ్వర్యంలో మహాఅన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో తుమ్మల సత్యనారాయణచౌదరి, చిమట మదార్–పద్మ, కమిటి సభ్యులు సుధీర్‌బాబు, రవి, లక్ష్మణ్, వీరయ్య, భరత్, గోపి,సైదులు, అభిలాష్, కిశోర్, పద్మ, సైదులు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అవగాహన అవసరం

### - ఎస్ఐ జి.ముత్తయ్య

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకొని వాటి మోసాల బారిన పడకుండా జాగ్రత్త పడాలని హుజూర్‌నగర్ ఎస్ఐ జి.ముత్తయ్య అన్నారు. బుధవారంహుజూర్‌నగర్ పట్టణంలోని బాలికల మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థినిలకు సైబర్ నేరాలు, మైనర్ వివాహాలు, రోడ్డు భద్రత వంటి విషయాలపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన కొద్దీ మోసాలు కూడా పెరిగాయన్నారు. స్మార్ట్ ఫోన్ వాడేప్రతి ఒక ్కరు సైబర్ కేటుగాళ్ల మోసాలకు బలై బ్యాంకు ఖాతాలో ఉన్న నగదు పోగొట్టుకుంటున్నారన్నారు. ఈ విషయంలో గ్రామీణ ప్రాంతాలలో ఉండే అవగాహన లేని గ్రామీణులు, గృహిణిలు, ఉద్యోగస్తులు ఈ రకమైన మోసాలకు బలవుతున్నారని అన్నారు. ఇలాంటి సంఘటనలు జరిగినపుడు వెంటనే పోలీస్‌లకు సమాచారం ఇస్తే కొంత మేరకు ప్రయోజనం ఉంటుందని తెలిపారు. చదువుకున్న విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. మైనర్ బాలికలకు వివాహాలు చేసే వారిపై చట్టపరమైన



చర్యలు ఉంటాయని, వివాహ వయసు వచ్చినపుడే బాలికలకు పెళ్లి చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగడానికి కారణం ట్రాఫిక్ అవగాహన లేకపోవడమే అన్నారు. రహదారులపై వచ్చీ పోయేటపుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించడంతోపాటు వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు విధిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రమేష్, ప్రిన్సిపాల్ రహనా, పోలీస్ సిబ్బంది, పాఠశాల టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సస్యరక్షణ చర్యలతో తెగుళ్ల నివారణ

### .డా.శ్రీనివాసరావు

*త్రిపురారం,11సెప్టెంబర్,ప్రభాతవార్త:*

ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు,వాతావరణ పరిస్థితుల ప్రభావంవల్ల ఆయకట్టేతర ప్రాంతాలలో సాగు చేస్తున్న మెట్ట వరి పంటల్లో అవగాహనతో చేపడుతున్న సస్య రక్షణ చర్యలతో తెగుళ్లను నివారించవచ్చని కంపసాగర్ కెవికె కార్యక్రమాల సమన్వకర్త డా.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానికంగా ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ పత్తి పంట సాగులో కాయకుళ్లు ,తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలతోపాటు వేరుశనగ సాగులో ఆకుపచ్చ తెగులు నివారణ,జాగ్రత్తలు,వరి పంటలో బ్యాక్టీరియా,ఆకు ఎండు తదితర తెగుళ్ల నివారణకు వ్యవసాయ అధికారులు,శాస్త్రవేత్తల సూచనలు,సలహాలతో సమయం,డబ్బు ఆదాతోపాటు పంటలను సంరక్షించుకోవచ్చన్నారు.స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ,అవసరమైతే క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు,వాడవలసిన మందులపై రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు.శాస్త్రవేత్తల సలహాలు,సూ చనలను పాటించి సరైన రసాయనాలను పిచికారి చేసి వాతారణ సమతుల్యతను,కాలుష్య నియంత్రణకు దోహదపడేలా చూడాలన్నారు.ఆయన వెంట సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ చంద్రశేఖర్ ,తదితరులు ఉన్నారు.




## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

### ....తీగల గిరిధర్‌రెడ్డి

*నూతనకల్,11సెప్టెంబర్,ప్రభాతవార్త:*

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని తుంగతుర్తి మార్కెట్ కమిటి చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని శ్రీ గణేష్ యూత్ చింతల బజార్‌వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద మహాన్నదాన కార్యక్రమం నిర్వహించగా, కార్యక్రమంలో గిరిధర్‌రెడ్డి దంపతులు పాల్గొని మాట్లాడారు.ఆధ్యాత్మిక చింతనతోనే మనసుకు ప్రశాంతత లభిస్తుందని ,భగవంతుని సన్నిధిలో ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడంతో భగవంతుని కృపకు పాత్రులమవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి,మాజి సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి,నాయకులు భూరెడ్డి సంజీవరెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య, దేవిరెడ్డి నర్సిరెడ్డి,బద్దం వెంకట్‌రెడ్డి,బండపల్లి సాగర్,చంద్రారెడ్డి,శ్రీ గణేష్ యూత్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ వార్త

# పోషకాహారంతో సంపూర్ణ అరోగ్యం



*వేములపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*

పోషకాహారంతో సంపూర్ణ అరోగ్యమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రజిని అన్నారు. బుధవారం వేములపల్లిమండలం బుగ్గబాయిగూడెంలో అంగన్‌వాడీ కేంద్రంలో పోషణమాపోత్స వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగాఅమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పోషకాలు కలిగిన అహారం తీసుకుంటే అరోగ్యంగా ఉంటారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోపోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శారద, పంచాయతీ కార్యదర్శిసబితా, అంగన ్వాడీ టీచర్ రోజా, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం నిర్వహించుకోవాలి

### - కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి



*నేరేడుచర్ల సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*

ప్రశాంత వాతావరణంలో గణపతి నిమజ్జన వేడుకలను నిర్వహించుకోవాలని కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని చిల్లేపల్లి మూసీనది వద్ద నిర్వహించే నిమజ్జన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ గ్రామాల నుంచి గణపతి విగ్రహాలను నిమజ్జనం చేయడానికిపెద్ద ఎత్తున మూసీ నది వద్దకు తరలి వచ్చే అవకాశం ఉన్నందున పటిష్టంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రాత్రి సమయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండావిద్యుత్ దీపాలను అమర్చాలని, బారికేడ్లు ఏర్పాటు చేసి వంతెన పైకి వాహనాలను ఒక్కొక్కటిగా పంపించాలని, గణపతి విగ్రహాలను నిమజ్జనం చేయడానికి క్రేన్లు ఏర్పాటు చేయాలని ఎస్ఐ రవీందర్‌నాయక్ ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నిరుపేద కుటుంబానికి బిఆర్ అంబేద్కర్ యూత్ చేయూత

మోతె,11సెప్టెంబర్,(ప్రభాతవార్త):



మండల పరిధిలోని రావిపహాడ్ గ్రామంలో రెక్కాడితేగాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి పెద్దదిక్కయిన యజమాని గజ్జి కనకయ్య ఇటీవల గుండెపోటుతో అకాల మరణం చెందారు. మృతుని కుటుంబ సభ్యులు భార్య కమలమ్మ,కుమారులు కరుణాకర్,నవీన్‌లకు అదే గ్రామానికి చెందిన బిఆర్ అంబేద్కర్ యూత్ సభ్యులు రూ.33 వేలు అందించి కనకయ్య కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో ఎవ్వరికి ఏ ఆపద వచ్చినా యూత్ తరుపున వారికి అండగా ఉంటామన్నారు.తమ కుటుంబానికి అండగా నిలిచిన యూత్ సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ,యువకు లు,తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర వస్తువులు సరఫరా

ప్రభాతవార్త, సూర్యాపేట:



తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు కాకవికలమైన ఖమ్మం నగరంలోని వరద బాధితులకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ స్త్రీల సమాజం అధ్యక్షురాలు పెదపంగు కవిత ఆధ్వర్యంలో భగత్ సింగ్ నగర్ సెంటర్ లీడర్ కత్తుల సృజన ప్రేమ్ కుమార్ సహకారంతో 30 కుటుంబాలకు వారం రోజులకు సరిపోను నిత్యవసర వంట సామాగ్రిని అందజేసేందుకు చర్చి నుండి ఖమ్మం నగరానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సెంటినరీ బాప్టిస్ట్ చర్చ సంఘకాపరి ప్రభుదాస్ మాట్లాడుతూ సమాజ సేవలో స్త్రీల సమాజం ముందు వరుసలో ఉంటుందని వరద ప్రభావంతో సర్వం కోల్పోయిన ప్రజలకు తమ వంతు సహాయం చేయడానికి ముందుకొచ్చినందుకు భగత్ సింగ్ నగర్ సెంటర్ వారిని అభినందిస్తున్నానని 30 కుటుంబాలకు వారం రోజులకు సరిపోను వంట సామాగ్రిని అందజేస్తున్నట్లు ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్న తోటి మానవులను ఆదుకోవడం వలన దేవుడు కూడా మనకు సహాయం చేస్తాడని సహాయం చేసే గుణం ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని సూచించారు. వంట సామాగ్రితో తరలి వెళ్తున్న వాహనాన్ని పాస్టర్ ప్రభుదాసు జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో సెంటినరీ బాప్టిస్ట్ చర్చి అధ్యక్షుడు జాన్ సుమిత్ర, కమిటీ సభ్యులు, స్టెల్లా ప్రభుకిరణ్, దుబ్బా రాములమ్మ అరుణ, తులసి, సెంటర్ సభ్యులు, ఎస్తర్, మరియమ్మ పద్మ ఆరోగ్యమ్మ, సుగుణ, యశోద, లింగమ్మ, విమల రాణి, కలమ్మ, సంఘ సభ్యులు వంగూరు దానేలు జోసఫ్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

# వరదబాధితులకు సహాయం

పెన్‌పహాడ్,11సెప్టెంబర్,(ప్రభాతవార్త):



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మున్నేరు వాగు పొంగి ఖమ్మంలోని పలు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకుపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురై బాధపడుతున్న ప్రజలను మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొంగరి గోపికృష్ణ బుధవారం ఖమ్మంలోని వరద ముంపు ప్రాంతాలను తన మిత్ర బృందంతో సందర్శించి అక్కడి ప్రజలకు ధైర్య చెప్పి పలు కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించారు.ఈ సందర్భంగా అక్కడి ప్రజలు గోపికృష్ణ చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్లపు రవి, నల్లపు హరిబాబు,తిపిరిశెట్టి వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# వరదబాధితులకు సహాయం

మోతె,11సెప్టెంబర్,(ప్రభాతవార్త):



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన వరద బాధితులకు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి పిలుపుమేరకు బుధవారం మండల పరిధిలోని సర్వారం గ్రామానికి చెందిన మిక్కిలినేని కృష్ణ కిరీటి స్పందించి 300బెడ్‌షీట్లు,300టవల్స్,300 పిల్లో కవర్స్‌ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇంచార్జ్ మల్లేశ్వర్‌కు అందజేశారు.వరద బాధితులకు సహాయం చేయడంపట్ల వారిని గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో మిక్కిలినేని పురుషోత్తంరావు, మేకల గురు కృష్ణ,మాజీ ఎంపిటిసి నోముల వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షులు ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరిలో భక్తిభావం పెంపొందాలి

మోతె,11సెప్టెంబర్,(ప్రభాతవార్త):



ప్రతి ఒక్కరిలో భక్తిభావం పెంపొందాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి అన్నారు.బుధవారం మండలపరిధిలోని ఉర్లుగొండ గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రామదండు యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.గణేష్ మండపాల వద్ద యువత ఎంతో నియమ నిష్టలతో పూజలు చేసి స్వామివారి అనుగ్రహం పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్యగౌడ్,వార్డు మెంబర్లు,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# మతం ఏదైనా భక్తి ఒక్కటే

పెన్‌పహాడ్,11సెప్టెంబర్,(ప్రభాతవార్త):

సూర్యాపేట పట్టణంలోని 28వ వార్డు జెజె నగర్‌కు చెందిన గవన్ పాషా గత 4 సంవత్సరాలుగా కులమతాలకు అతీతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తు న్నాడు. హిందు వులే కాదు ముస్లీమ్స్ కూడా ఈ ఉత్సవాలను నిర్వహి౦చవచ్చని చాటి చెబుతున్నాడు.తాను నివాసం ఉం టున్న సూర్యాపేట జెజె నగర్ కాల నీలో అతనే వినాయకుని విగ్రహాన్ని తీసుకువచ్చి పలువురితో కలిసి వినాయక ఉత్సవ కమిటిని



ఏర్పాటు చేసి ప్రతి రోజు పూజలు నిర్వ హించడమేకాకుండా గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమాలు, వివిధ రకాల పిండి వంటకాలతో ఎంతో ఘనంగా నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా గణేష్ కమిటి అధ్యక్షులు ఎస్‌కె.గవన్ పాషా మాట్లాడుతూ దేవుళ్లు అంతా ఒక్కటేనని , అందుకే ప్రతి ఒక్కరి మనోభావాలను తాను గౌరవిస్తానని ,హిందూ ముస్లీం భాయిూ భాయిగా ఉండాలని , అందుకే హిందువులు నిర్వహించే పండుగలను కూడా తాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా నవరాత్రుల సందర్భంగా తమ కాలనీలో వినాయకుని విగ్రహాంను చుట్టుపక్కల ఉన్న విగ్రహాల కన్నా పెద్దగా ఉండాలని పోటీ పడి భారీ లంబోదరుడిని కొనుగోలు చేసినట్లు తెలిపారు.గల్లి గల్లికి , వాడకో వినాయకుడిని పెడుతున్న ఈ రోజుల్లో కులమతాలకు అతీతంగా ఆయా కాలనీ భక్తులందరూ ఘనంగా గణపతికే పూజలు చేస్తారు.అలాగే తాను ఈ పండుగను చేయడానికి సహకరించిన ఈ వార్డు ఆడపడుచులకు కమిటి సభ్యులు ఎండి మహాయిూనొద్దిన్ కు, నక్కపోతు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ,వీర కుమార్,బొల్లికొండ వీరస్వామిలకు గవన్ పాషా ధన్యవాదాలు తెలిపారు.

## సూర్యాపేట వార్త

# ఇంటింటి జ్వర సర్వే నిర్వహించిన ఆరోగ్య సిబ్బంది

నూతనకల్,11సెప్టెంబర్,(ప్రభాతవార్త):



మండల పరిధిలోని టీక్యా తండాలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటి జ్వర సర్వే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ చరణ్ నాయక్,ఎంఎల్‌హెచ్‌పి మనీషా, హెల్త్ అసిస్టెంట్ మొరిగాల ఆనంద్‌గౌడ్, వెంకన్న,నగేష్, ఝాన్సీ,ఎఎన్ఎం శాంత,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో టై బెల్ట్, ప్యాడ్లు పంపిణి

నూతనకల్,11సెప్టెంబర్,(ప్రభాతవార్త):



మండల పరిధిలోని అలుగునూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లను,కీ.శే.వనం భద్రమ్మ కుమారుడు వనం లింగయ్య టై బెల్టులను బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉప్పు నాగయ్య మాట్లాడుతూ పాఠశాలను అభివృద్ధి పథంలో నడపడంలో గ్రామ ప్రజలు ముందున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బంటు క్రాంతికువార్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కోళ్ల శోభ, సిబ్బంది నాగేశ్వర్‌రావు, సురేందర్, సరిత, కమిటి సభ్యులు మమత, పాల్గొన్నారు.

# బెజుగం రాధమ్మ కుటుంబాన్ని పరామర్శించిన బీర్ల శంకర్

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేట మండల కేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచి బెజుగం రాజేశ్వర్, సోదరులు నాగభూషణం, బెజుగం శ్రీనివాసులు మాతృమూర్తి బెజగం రాధమ్మ ఇటీవల మృతి చెందగా బుధవారం తెలంగాణ రాష్ట్ర తాజా మాజీ సర్పంచుల ఫోరం ప్రధాన



కార్యదర్శి, బీర్ల ఫౌండేషన్ కోఆర్డినేటర్ బీర్ల శంకర్ పరామర్శించారు. రాధమ్మ చిత్రపటం వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు గౌటే లక్ష్మణ్, మాజీ సర్పంచి అంకతి బాలయ్య, పాముకుంట కాంగ్రెస్ నాయకులు రంగ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బునాదిగాని కాలువ నిర్మాణంపై పాలకులు నిర్లక్ష్యం వీడాలి

**-మూసి ప్రాంతంలో గోదావరి జలాలు అందించేందుకు డిపిఆర్ రూపొందించాలి**

**-భువనగిరి కలెక్టరేట్ ముందు ధర్నా, వినతి**

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

బునాదిగాని కాలువకు నిధులు మంజూరు చేసి గోదావరి జలాలు అందించాలని సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల మోటార్ సైకిల్ యాత్రలో భాగంగా బుధవారం పట్టణ కేంద్రంలో పురవీధుల గుండా భారీ బైక్ ర్యాలీ నిర్వహించి ముగింపు సందర్భంగా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు హాజరై మాట్లాడుతూ.. భువనగిరి జిల్లాకు ఆధారంగా ఉన్న చిన్న నీటి వనరులపై బునాదిగాని కాలువ నిర్మాణంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, దశాబ్దాలు గడుస్తున్నా పాలకుల మాటలు తప్ప చేతలు లేవని, 2006 సంవత్సరంలో ప్రారంభమైన కాల్వ పనులు ప్రభుత్వాలు, పాలకులు మారారు తప్ప కాలువను పూర్తి చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి రెండు నెలలు సమయం ఇస్తున్నామని



బునాదిగాని కాలువ పూర్తి చేసి గోదావరి జలాలు అందించేందుకు నిధులు, కార్యాచరణ రూపొందించని పక్షంలో ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం అదనపు కలెక్టర్ గంగాధర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహా, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి, దయ్యాల నరసింహ, బొల్లు యాదగిరి, మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, రాచకొండ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

యాద్రాద్రి భువనగిరి వార్త

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ కేంద్రంలోని రిక్షా కార్మికుడు కర్రే రాములు, కాసుల బాధ హరి, కటకం ఆంజనేయులు తల్లి, రిపోర్టర్ ఎండి జహంగీర్ భార్య ఇటీవల మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకొని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ బుధవారం కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, యువజన నాయకులు బీదని మధు, దయ్యాల సంపత్, కూతాటి అంజన్, జూకంటి చిన్న ఉప్పలయ్య, పెద్ద ఉప్పలయ్య, మొర్తల రమణారెడ్డి, జింకల భరత్, ఎండి.గోరమియా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు చేసిన బుడమ కుటుంబం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయిమందిరంలో నవరాత్రి ఉత్సవాల విఘ్నేశ్వర స్వామివారికి బుధవారం బుడమ కుటుంబం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మంత్రోచ్చారణలు చేయగా బుడమ సత్యనారాయణ పద్మ దంపతులు, బుడమ నిశాంత్ మానస దంపతులు పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మంగళహారతులు, స్వామివారికి అందజేసి భక్తి పాటలు పాడారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

## భక్తి శ్రద్ధలతో అష్ట ద్రవ్య గణపతి హోమం

రాజాపేట ప్రభాతవార్త:



వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో కొలువుదీరిన గణనాథునికి ప్రత్యేక పూజలు అనంతరం అష్ట ద్రవ్య గణపతి హోమం శాస్త్రోత్తంగా నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ హోమం నిర్వహించగా రిటైర్డ్ ఉత్తమ ఎంఈఓ బల్ల దామోదర్ వరలక్ష్మి, బుడమ సత్యనారాయణ పద్మ, నంగునూరు రాజు రితిక, ఉప్పల రమేష్ స్వప్న దంపతులు పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. నవరాత్రి ఉత్సవాలలో గణపతి హోమం నిర్వహించడం పట్ల కలిగే మంచిని ఆలయ అర్చక స్వాములు వివరించారు. గ్రామ అభివృద్ధి ప్రజల క్షేమం కోసం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చెప్పారు.

## తెలంగాణ ఉద్యమ నేత జిట్టాకు ఘన నివాళులు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యమ వీరుడు జిట్టా బాలకృష్ణారెడ్డి సంతాప సభను బుధవారం భువనగిరి క్లబ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం క్లబ్ సభ్యులు మాట్లాడుతూ.. జిట్టా బాలకృష్ణారెడ్డి క్లబ్ సభ్యులుగా ఉండి అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించారని, 5 లక్షలతో క్లబ్ గార్డెన్, జిమ్ ఏర్పాటు చేశారని కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ గౌరవ సభ్యులు గద్దె నరసింహ, గోరింకల శివశంకర్, కాలేరు వినోద్; శెట్టి బాలయ్య, ఎడ్ల సత్తిరెడ్డి, అతికం లక్ష్మీనారాయణ గౌడ్, కొలుపుల అమరేందర్, నోముల పరమేశ్వర్ రెడ్డి, ఎండి.జావేద్, పెంట నరసింహ, సాధు విజయ్, నీలం రమేష్, ఇట్టబోయిన గోపాల్, అప్పల్ రెడ్డి, ముత్తు, ఎన్విడి నాగేశ్వరరావు, బెండ కృష్ణ, బాలయ్య, పిట్టల రాములు, సోమ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**-బొమ్మాయి పల్లిలో కొవ్వొత్తుల నివాళులు**

-జిట్టా బాలకృష్ణారెడ్డి స్వగ్రామం బొమ్మాయిపల్లిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి గ్రామ ప్రజలు కొవ్వొత్తులతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ.. ఏ పదవిలో లేకున్నా గ్రామానికి ఎనలేని సేవలు చేశారని, అంతగి గొప్ప నేత అకాల మరణం చెందడం బాధాకరమని అన్నారు.

## రాజాపేటను ఆకస్మికంగా సందర్శించిన డీఏవో గోపాల్

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలాన్ని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. రుణమాఫీ ప్రక్రియలో భాగంగా రేషన్ కార్డు లేని వారి వివరాల సేకరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. నిర్వహణ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. చల్లూరు గ్రామంలో పంట వివరాల నమోదు కార్యక్రమాన్ని కూడా ఆయన పరిశీలించారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంట రాజాపేట మండలం వ్యవసాయ అధికారిని అపర్ణ, ఏఈవోలు అంజయ్య, ప్రణీత కవిత, వినీత రైతులు పాల్గొన్నారు.



## లైట్ మోటార్ వెహికల్ యూనియన్ ఆధ్వర్యంలో అన్నదానం

ఆలేరు ప్రభాతవార్త:



శ్రీ గణనాదుని నవరాత్రులు వేడుకలు పురస్కరించుకొని బుధవారం పట్టణ కేంద్రంలో స్థానిక ఎస్‌బీఐ ఆవరణం వద్ద ఆలేరు లైట్ మోటార్ వెహికల్ యూనియన్ ఆధ్వర్యంలో అధ్య క్షులు మండల రామ్మూర్తి అధ్యక్షతన స్థానిక ఎస్ఐ రజినీకార్ అన్నదాన కార్య క్రమవ యను ప్రారంభోత్సవం చేశారు. ముందుగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ హాజరై గణనాథుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఆలేటి రవి, ప్రధాన కార్యదర్శి పోతు ప్రవీణ్, గౌరవ అధ్యక్షులు రాంచంద్ర రెడ్డి, కార్యదర్శి దొంతుల రాములు, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, కుళ్ళ సిద్ధులు, సిద్ధులు, జానీ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలను తనిఖీ చేసిన బాంబు స్క్వాడ్ బృందం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలంలోని పలు గ్రామాలలో వినాయక నవరాత్రి ఉత్సవాల ఏర్పాటు చేసిన కొన్ని మంటపాలను మంగళవారం సాయంత్రం ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎస్సై చెప్పారు.



# అంగన్వాడి కేంద్రాల ద్వారా సంపూర్ణ అభివృద్ధి

*నేరేడుచర్ల సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*

అంగన్వాడి కేంద్రాలు గర్భిణీ మహిళల, బాలింతల పిల్లల సంపూర్ణ అభివృద్ధికి తోడ్పడతాయని ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు యశోద, ఎన్.రాజ్యలక్ష్మిలు అన్నారు. పోషణ మహోత్స వాలలో భాగంగా బుధవారం నేరేడుచర్ల మండలం కల్లూరులో మున్సిపాల్టీ పరిధిలోని రామాపురం అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించిన కార్య క్రమా ల్లో పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూ చించారు. ప్రీ స్కూల్ పిల్లలకు రాయడం, చదవడం పుస్తకాలను కుడి నుండి ఎడమకు ఏ విధంగా పుస్తకాన్ని తిరిగవేయాలి, నర్స రీ, ఎల్‌కెజి, యుకేజీ పిల్లలకు విడి విడిగా కార్యక్రమాలు నేర్పించడం, ఆటపాటలతో విద్యను అందించడంపై అవగాహన కల్పించారు. గర్భవతులు, బాలింతలు ఆరోగ్యంతోపాటు శిశువులు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పోషకాహార ప్రాధాన్యత, వంట చేసే విధానంలో మార్పులు చేయడం వల్ల పోషకాలు నష్టపోకుండా ఎలా వంటచేయడంపై ప్రదర్శన



ద్వారా తెలిపారు. ప్రతినెల పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి బరువులు, ఎత్తులు తీసి తల్లులకు పోషణ గురించి కౌన్సి లింగ్ ఇవ్వడం కూడా అంగన్వాడి టీచర్ల ద్వారా చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగనా ్వడి టీచర్లు భూదేవి, ఆర్.ప్రీతి, పి.అన్నమ్మ, పంచాయితీ కార్యదర్శి సైదులు,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరెడ్డి, ఆయా వెంకటమ్మ, గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లిద ండ్రులు పాల్గొన్నారు.

# గణపతి ఉత్సవాల్లో భాగంగా పలు వార్డుల్లో అన్నదాన కార్యక్రమం

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని 4వ వార్డు, 18వ వార్డుల్లో వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని మండపాల వద్ద బుధవారం అన్నదాన కార్య క్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 4వ వార్డు కౌన్సి లర్ ఒరుగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే వినాయక చవితి ఉత్స వాలను ఘనంగా నిర్వహిస్తున్న కమిటి వారిని అభినందించారు. స్వామివారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సి పల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, అన్న ప్రసాద దాత కొప్పోజు మూర్తితో కలిసి ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో జుట్టుకొండ సత్యనారాయణ, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, పొలిశెట్టి లక్ష్మినరసింహారావు, విజయ్, ప్రభాకర్‌రెడ్డి, జనార్దన్, సత్యనారాయణ, పురుషోత్తం, నాగ లక్ష్మి,



రాజ్యలక్ష్మి, కవిత, పద్మ, 18వ వార్డులో జరిగిన అన్నదాన కార్యక్రమంలో జక్కుల మల్లయ ్య, జక్కుల మల్లమ్మ, మధు, జాని, మహేష్, శివ, గోపి, నవీన్ బాబా, ప్రేమ్‌కుమార్, వినోద్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలతో ప్రజలకు అండగా కమ్యూనిస్ట్ పార్టీ

**- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్**

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రాంతంలో నాటి సాయుధ పోరాటం నుండి నేటి ప్రజా సమస్యల పరిష్కార ఉద్యమాలతో పేద ప్రజలకు అండగా కమ్యూనిస్ట్ పార్టీ పని చేస్తుందని సిపిఐ పార్టీ రాష్ట్ర కార వ్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. 76వ తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్స వాల్లో భాగంగా సూర్యాపేటలో జరగనున్న కార్యక్రమానికి నియోజకవర్గంలోని చింతలపాలెం, మఠంపల్లి, మేళ్లచెరువు, గరిడేపల్లి, నేరేడుచర్ల మండలాల్లో ఉన్న అమరుల స్థూపం నుండి మొదలైన సిపిఐ పార్టీ జాత హుజూర్‌నగర్ పట్టణానికి వచ్చిన నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ జరగని పోరాటాలు నాడు సిపిఐ పార్టీ నిజాం నిరంకుశ పాలన, భూస్వామ్య దౌర్జన్యాలపై పోరు చేసి తెలంగాణ విముక్తి కోసం పని చేసిందన్నారు. నేడు రాష్ట్రంలో, దేశంలో అభివృద్ధి అనేది కాగితాల మీద మాత్రమే కనిపిస్తుందని, క్షేత్ర స్థాయిలో కనిపించడం లేదన్నారు. హుజూర్‌నగర్ ప్రాంతంలో దొంతిరెడ్డి శంభిరెడ్డి, దాసరి లింగన్న, మిలటరీ గోపయ్య, చింతలపూడి రాములు వంటి వారు ఈ ప్రాంతంలో తెలంగాణ ఉద్యమంలో పని చేసి అమరులయ్యారన్నారు. వారి ఆశయాలను



సాధించేందుకు కృషి చేయాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దోపిడి దౌర్జన్యాలను ఎదిరిస్తూ సిపిఐ పార్టీ ప్రజల పక్షాన నిలిచిందన్నారు. దేశంలో మతతత్వం, కార్పోరేటీకరణ పెరిగి దేశంలో విచ్ఛిన్నకర శక్తులు విజృంభిస్తున్నాయన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలని పిలుపునిచ్చా ్చరు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు, నాయకులు కంబాల శ్రీనివాస్, గుండు వెంకటేశ్వర్లు, దేవరం మల్లీశ్వరి, ఉస్తేల నారాయణరెడ్డి, బద్ధం కృష్ణారెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, ధూళిపాల ధనుంజయనాయుడు, దొంతగాని సత్యనారాయణ, జడ శ్రీనివాస్, ఎల్లావుల రమేష్, అమరారపు పున్నయ ్య తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ ఏర్పాటు

**- సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు**

*నేరేడుచర్ల సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*

అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని సిపిఐ పార్టీ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట 76వ వార్షికోత్స వ ప్రచార జాత నేరేడుచర్లకు చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికి తెలంగాణకు స్వాతంత్ర్యం రాలేదని తెలంగాణను ఒక ప్రత్యేక దేశంగా ఉంచాలని ఆనాటి నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ చేసిన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్రం కూడా భారతదేశంలో అంతర్భాగం కావాలని సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి 5 వేల మంది త్యాగంతో తెలంగాణను భారతదేశంలో విలీనం చేసిన ఘన చరిత్ర సిపిఐ పార్టీదని, ఇవాళ తెలంగాణ ప్రజలంతా మేము భారతీయులం అని సగర్వంగా చెప్పటానికి ఆనాటి సిపిఐ పార్టీ చేసిన త్యాగం, పోరాట ఫలితం అని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్స వాలు ఈనెల 17వ తేది వరకు సూర్యాపేట జిల్లావ్యాప్తంగా గ్రామ గ్రామాన నిర్వహిస్తున్నామని, 17వ తేది హైద్రాబాద్‌లో ముగింపు సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ జాతా కార్యక్రమంలో మహిళ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాల ధనుంజయనాయుడు, కంబాల శ్రీనివాస్, బద్దం కృష్ణారెడ్డి, మహిళ సమా

ఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పతల కోటమ ్మ, దేవరం మల్లీశ్వరి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శిమల్లయ్య, నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, రావుల సత్యం, సిపిఐ నాయకులు ఊదర వెంకన్న, కుమార్,రాజు, వెంకట్, తెలుగుదేశం నాయకులు ఇంజమూరి వెంకటయ్య, పాల్వాయి రమేష్, టిఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



## హుజూర్ నగర్ వార్త

# వినాయక మండపాల వద్ద అగ్ని ప్రమాదాల నివారణ అవగాహన

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలో వినాయక చవితి నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా పలు వార్డులలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపాల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను బుధవారం హుజూర్‌నగర్ అగ్ని మాపక అధికారులు గణేష్ ఉత్స వ కమిటి సభ్యులకు ప్రమాద నివారణ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైర్ సిబ్బంది మాట్లాడుతూ మండపాల వద్ద అకస్మికంగా అగ్ని ప్రమాదాలు ఏర్పడితే ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోవాలో ప్రయోగాత్మకంగా వివరించి తెలిపారు. ఈ కార్య క్రమంలో ఫైర్ ఏఎస్ఐ రవిబాబు, సిబ ్బంది వెంకటేశ్వర్లు, నాగరాజు, సైదులు, రామారావు,గణేష్ ఉత్స వ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా 5వ వార్డులో అన్నదాన కార్యక్రమం

*హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలోని 5వ వార్డులోని రాంనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద విఘ్నేశ్వరునికి కమిటి సభ్యులు బుధవారం ఘనంగా పూజ లు నిర్వహించారు. స్వామివారి మండపం వద్ద ఏరా ్పటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని 27వ వార్డు కౌన్సి లర్ యరగాని గురవయ్యగౌడ్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్‌గౌడ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్స రం మాదిరిగానే ఈ సంవత్స రం కూడ రాంనగర్ కాలనీలో గణేష్ విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఆ దేవుని దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని కోరారు. ఈ కార ్యక్రమంలో ఎరగాని సత్యనారాయణ, ఉమ, జయలక్ష్మి, జయమ్మ, యశోద, ముసుగుల పాపిరెడ్డి, విజయలక్ష్మి, బొబ్బా ఈశ్వర్‌రెడ్డి, పద్మ, వట్టికూటి వెంకటేశ్వర్లు, పద్మ, కల్లు కృష్ణారెడ్డి, హరిత, ప్రసాద్, జ్యోతి, రామాంజనేయులుతోపాటు భక్తులు, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

*తిరుమలగిరి 11 ప్రభాతవార్త*

తెలంగాణ సాయుధ పోరాట 76వ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యవర్గ సమావేశం జంపాల మల్లయ్య అధ్యక్షతన మల్లీశ్వరి థియేటర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పేదల హక్కుల కోసం నిజాం రాచరిక వ్యవస్థ నిర్మూలన కోసం గ్రామీణ భూస్వాముల దొరల దౌర్జన్యాల అంతం కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగి 76 సంవత్సరాలు అయిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆనాటి పోరాట యోధులను జిల్లాలో, మండలాల్లో గ్రామాలలో అమరవీరుల స్తూపాల వద్ద శ్రద్ధాంజలి ఘటించి వారి ఆశయాల కోసం పోరాటాలు చేస్తామని తెలిపారు. తెలంగాణ పోరాటం నిజాం సర్కార్‌ను కూల్చుటకు జరిగిన పోరాటంకు సిపిఐ పార్టీ నాయకత్వం వహించిందని అన్నారు. ఈ పోరాటంలో 4500 మంది ప్రజలు ప్రాణాలర్పించారని 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచారని, 3000 గ్రామాలలో గ్రామ రాజ్యాలు ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. పదివేల మంది గెరిల్లా దళ సభ్యులుగా లక్ష మందికి పైగా రక్షక దళ సభ్యులుగా పోరాటం చేశారని ఆయన అన్నారు. ఈ పోరాటంలో బైరాన్‌పల్లి, కోటికల్లు, అల్లినగరం, మొండ్రాయి, పరకాల, గుండ్రంపల్లి, మల్లారెడ్డిగూడెం, చింతలమ్మ గూడెం మొదలగు గ్రామాలలో రజాకార్లు



నిజాం బలగాలతో వందలాది మందిని నిర్దాక్షణంగా కాల్చి చంపారని ఆయన అన్నారు. ఈ పోరాట వార్షికోత్సవాలు 13న తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి, తుంగతుర్తి, నూతనకల్, మద్దిరాల, నాగారం మండలాల్లో జరుగుతాయని దీనిలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్లంల యాదగిరి, సిపిఐ మండల కార్యదర్శి ఫయాజ్, మండల కార్యవర్గ సభ్యులు తీపిరాల శ్రీకాంత్, ఎర్ర మొగిలి, జంపాల స్వరూప, అరిగే అంజయ్య, బోండ్ల వెంకన్న, ఇక్బాల్, కనుక అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆత్మహత్యల నివారణ అవగాహన కార్యక్రమం

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*



ప్రపంచ ఆత్మహత్యల నివారణ దిరోత్సవం పురస్కరించుకొని వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ బుధవారం మండలంలోని గురుకుల సాంఘిక సంక్షేమ, కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు, ఆత్మహత్య నివారణ, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి జీవితం విలువైనదని, ఎవరైనా ఆత్మస్థైర్యం కోల్పోయి, మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యలు చేసుకోకూడదని, జీవితం విలువను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమ్య, సరిత, వైద్య సిబ్బంది శారద, సరోజన తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

*పెన్‌పహాడ్,11సెప్టెంబర్,ప్రభాతవార్త:*

మండల కేంద్రానికి చెందిన దాసరి సర్వయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్‌రావు తాను అందుబాటులో లేనందున గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒగ్గు రవితో మృతుని కుమారుడు దాసరి లక్ష్మణ్‌కు 4వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఒగ్గు రవి మాట్లాడుతూ మండల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి కష్ట సుఖాల్లో అండగా నిలబడే నాయకుడు సురేష్‌రావు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఒగ్గు భిక్షం,ఒగ్గు పాల్గుణ,వగ్గు రాజు,మొలుగూరి నాగేంద్రబాబు ఉన్నారు.అదేవిదంగా అన్నారం బ్రిడ్జి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్వతం లింగయ్య మృతి చెందిన విషయం తెలుసుకుని తూముల సురేష్‌రావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.వారి ఆదేశానుసారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెరుకు ఉపేందర్ బుధవారం లింగయ్య దినకర్మకు హాజరై మృతుని కుటుంబ సభ్యులకు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజి వార్డు మెంబర్లు నక్క శంకర్,యగ్గడి మధువర్మ, సీనియర్ నాయకులు పొడపండి లెనిన్, మీసాల వీరయ్య,యగ్గడి రంగయ్య,మేకల అంతయ్య,లక్కపాక దేవయ్య, నక్క యాదగిరి, పర్వతం అప్పయ్య,జటంగి సైదులు,నారాయణదాసు వెంకన్న, పొడపంగి ప్రశాంత్, బెజవాడ వెంకన్న, నాయకులు,కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తీన్మార్ మల్లన్న

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*



అడ్డగూడూరు పట్టణ కేంద్రానికి చెందిన సుతారపు రంగయ్య అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం భౌతికగాయానికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పూలమాలలు వేసి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన తన కారు డ్రైవరు బండారి ప్రవీణ్ ఇంటికి వెళ్లి కుటుంబ సబ్యులతో కలిసి భోజనం చేశారు.


## పౌష్టికాహారం తీసుకోవాలి

*ప్రభాతవార్త, సూర్యాపేట:*



సూర్యాపేట జిల్లా, బాలెంల సెక్టార్ 12వ వార్డు పిల్లలమర్రి అంగన్వాడి కేంద్రాల అంగన్వాడి టీచర్లు సోమగాని రమణ, సుజాత, ఏర్పుల సలోమిల ఆధ్వర్యంలో బుధవారం పోషణ వారోత్సవాలను పురస్కరించుకొని పోషకాహార విలువలపై గర్భిణీ మహిళాలకు, బాలింతలకు చిన్నారులకు అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వార్డు కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌష్టికాహారం తతీసుకోవడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని పౌష్టికాహారంతోనే తల్లి, బిడ్డ క్షేమంమని, గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టిక ఆహారం పండ్లు, ఆకకూరలు, కూరగాయలు, పాలు, గుడ్లు, మాంసం, చేపలు ఎక్కువగా తీసుకోవడం వలన రక్తహీనత లేకుండా సుఖప్రసవము అవుతుందని అన్నారు. బరువు తక్కువ పిల్లలు పుట్టడం వలన వారికి ఎలాంటి అనారోగ్యం వచ్చిన పూర్తి అనారోగ్యానికి గురి అవుతారని తెలిపారు. బరువు తక్కువ పిల్లలకు అంగన్వాడి కేంద్రంలో ప్రత్యేక శ్రద్ధతో సమతుల్య ఆహారం ఇస్తూ వారికి అదనంగా ఒక గుడ్డు, 100ఎంఎల్ పాలు, మురుకులు, పప్పు, బాలామృతం ప్లస్ ఇచ్చి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతున్నట్లు, ప్రతినెల పిల్లల బరువులు తీయించుకొని వారి గ్రోత్‌ను తెలుసుకోవాలని తల్లులకు తెలిపారు. విటమిన్లు మినరల్స్ అన్ని రకాల పోషకాలు గల ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుష్ప, శ్రీదేవి, సూపవైజర్స్ చంద్రిక, జ్యోతి, వీరమ్మ, పోషణ అభ్యయాన్‌కో ఆర్డినేటర్ ఝాన్సీ ఆయాలు మల్లమ్మ మౌనిక స్వరూప గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి వార్త



## తిరుమలగిరిలో బస్ డిపో ఏర్పాటు చేయాలని బైక్ ర్యాలీ

*తిరుమలగిరి 11 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండల కేంద్రంలో బస్సు డిపో ఏర్పాటు చేయాలని బస్ డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో తిరుమలగిరి బస్టాండు నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బస్ డిపో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య మాట్లాడుతూ తిరుమలగిరి దినదినం వ్యాపార పరంగా అభివృద్ధి చెందుతూ అనేక మంది ప్రయాణికులకు వ్యాపారస్తులకు నిలయంగా మారిన తిరుమలగిరి మండల కేంద్రంలో బస్ డిపో నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ జాన్ మహ్మద్‌కు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎవరెస్ట్ యూత్ ఆర్గనైజేషన్ జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి కట్కూరి ఉపేందర్, పాషా, వేల్పుల లింగయ్య, నలుగూరి రమేష్, పయ్యాముల వీరయ్య, తోపుడుబండ్ల యూనియన్ అధ్యక్షులు ప్రకాష్, చిలకల రమేష్, గంట లక్ష్మణ్, కందుకూరి కొండయ్య, లక్ష్మయ్య, నాగేష్, చిలుకల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ

*నాగారం 11 ప్రభాతవార్త*



నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఈదుల సోమమ్మ(80) బుధవారం మృతి చెందగా తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ కుటుంబాన్ని సందర్శించి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన అంబటి లక్ష్మమ్మ ఇటీవల మరణించగా ఆమె కుటుంబాన్ని సందర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్, పసుపులేటి వెంకట్‌రెడ్డి, కృష్ణమూర్తి, వేణు, నాతి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## కిరణ్‌ను చంపిన వ్యక్తులను అరెస్టు చేయాలని రాస్తారోకో

*తిరుమలగిరి 11 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన వనగండ్ల కిరణ్‌ను హత్య చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని కిరణ్ కుటుంబ సభ్యులు సూర్యాపేట-జనగాం రహదారిపై బుధవారం రాస్తారోకో నిర్వహించారు. ఇలాంటి హత్య రాజకీయాలు జరగకుండా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాగారం సిఐ రఘువీర్ రెడ్డి, ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు నచ్చజెప్పి రాస్తారోకోను విరమింపజేశారు.



# వైభవంగా గణేష్ శోభాయాత్ర

**నేరేడుచర్ల సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

నేరేడుచర్లలోని పద్మావతినగర్ శ్రీసాయి అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన గణపతి శోభాయాత్రను బుధవారం సాయంత్రం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా పూలమాలలతో, విద్యుత్ దీపాలతో అలంకరించిన ట్రాక్టర్‌పై గణనాథుని ఏర్పాటు చేసి బ్యాండ్ మేళంతో బాణసంచాలతో వీధుల్లో ఊరేగింపు నిర్వహించి అనంతరం మూసీ నదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి, అపార్ట్‌మెంట్ సభ్యులు రాగిరెడ్డి గోపాల్‌రెడ్డి, కుంకు చిన్నయ్య, తాటికొండ శ్రీరామ్‌రెడ్డి, తాటికొండ సత్యనారాయణరెడ్డి, తేరాల వెంకటేశ్వర్లు, మాదవరెడ్డి, సైదిరెడ్డి, వెంకట్‌రెడ్డి, అలుగుబెల్లి వెంకటరెడ్డి,



కుంకుమోహన్‌రావు, కృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మురికి నీటిని తొలగించి దోమలను నివారించాలి

**- ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ**

**మేళ్లచెరువు సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**



మండలంలోని వెల్లటూరు గ్రామంలో బుధవారం ప్రత్యేక పరిశుభ్రత, పారిశుద్ధ్య కార్య క్రమాలను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎం పిడివో మాట్లాడుతూ గ్రామాల్లో డెంగ్యు జ్వరాలతో ప్రజలు అనేక ఇబ్బందుల పాలవుతున్నారని, ఇండ్లలో, ఇంటి పరిసరాలలో, పురవీధుల్లో మురికి నీటిని వెంటనే తొలగించి దోమలను నివారించాలని అన్నారు. గ్రామాల్లో ప్రతిరోజు దోమల మందులను పిచికారీ చేయాలని, దోమలను నివారించేందుకు అన్ని వీధుల్లో ఫాగింగ్‌చేయాలని శానిటేషన్ కార్య క్రమాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అన్ని పుర వీధులను పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో ఎంపివో తిరునగరు గోపి,, కొత్త ఉపేందర్, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంజనేయులు కుటుంబ సభ్యలను పరామర్శించిన కట్టెబోయిన అనిల్ కుమార్

**పెద్దవూర, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:**



మండలంలోని పోతునూరు గ్రామానికి చెందిన విద్యార్థి దశ నుండే ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల ఆంజనేయులు మరణించారు. విషయం తెలుసుకున్న ఏకే ఫౌండేష్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్‌కుమార్ ఆంజనేయులు భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఇసురాజు సైదులుయాదవ్, మేకల నాగయ్య యాదవ్, సైదులు గౌడ్, మన్నెం కోటి, బీసీ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు యువత పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కొడారి మల్లేష్

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన సోన్నాల ఎల్లయ్య మరణించడంతో మృతుని కుటుంబానికి గ్రామానికి చెందిన యువకుడు కొడారి మల్లేష్ రూ. 20వేలు ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సోన్నాయిల నర్సింలు, కనకుంట్ల పెంటయ్య, కనకుంట్ల స్వామి, కనకుంట్ల కృష్ణ, సోన్నాయిల సాయిలు, తోడేటి వెంకటేష్, గ్రామస్తులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# నిమజ్జన ప్రాంతాలను పరిశీలించిన ఎస్ఐ

**కొండమల్లేపల్లి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:**



గణేష్ నిమజ్జనం కొరకు ఏర్పాటు చేస్తున్నటు వంటి నిమజ్జన ప్రాంతాలను బుధవారం ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి పరిశీలించారు. మండల పరిధిలోని పెండ్లిపాకల చెరువు, అజ్మాపురం పుష్కరఘాట్ ప్రాంతాలను ఆయన పరిశీలించారు. నిమజ్జనం కొరకు అజ్మాపురం పుష్కరఘాట్ సురక్షిత ప్రాంతం ఆయన అని పేర్కొన్నారు. ఆయన వెంట తహసీల్దార్ ప్రశాంత్, ఎంపీడీవో రాంరెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు

**కొండమల్లేపల్లి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని పెండ్లిపాకల ఎక్స్‌రోడ్డు వద్ద జాతీయ రహదారి 167మీద బుధవారం ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి స్పీడ్ కంట్రోల్ కొరకు స్పీడ్ బ్రేకర్లను వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండ్లి పాకల ఎక్స్‌రోడ్డు వద్ద వాహనాలు అతివేగంగా రావడంతో యూటర్న్ తీసుకునే వాహనాలను ఢీకొట్టడంతో తరుచు ప్రమాదాలు జరిగి వాహనదారులు మృత్యువాత పడుతున్నారని, ప్రమాదాలను నివారించేందుకు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వేగం కన్న ప్రాణం మిన్న అని వాహనదారులు అతివేగంగా ప్రయాణించి ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలను ఒంటరి చేయవద్దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నఅడిశర్లపల్లి మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్‌టీయుటీఎస్ మండలాధ్యక్షుడిగా దండా వీరారెడ్డి

**పెద్దవూర, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:**

మండలంలో పీఆర్‌టీయుఎస్ మండల కార్యవర్గ సమావేశంలో పీఆర్‌టీయుఎస్ పెద్దవూర మండలాధ్యక్షుడిగా దండ వీరారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిగా శిగ మహేష్ గౌడ్ ఏకగ్రీవంగా సోమవారం ఎన్నుకున్నారు. మండల అసోసియేట్ అధ్యక్షులుగా ఇరుమాది పాపిరెడ్డి, మహిళా ఉపాధ్యాక్షులుగా మెట్ల రూపరెడ్డి, కార్యదర్శిగా గోపాల్, మహిళా కార్యదర్శిగా కుంభం పార్వతీలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు సన్మాన కార్యక్రమం ఆ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వడ్డెపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా బాధ్యులు మేదరి దేవేందర్, పులిచర్ల సీనియర్ ఉపాధ్యాయులు కోరే సుదర్శన్, శైలేష్, బాలు నాయక్, హరికృష్ణ, అబ్బాస్, రహీంపాషా, సంతోష్‌లు పాల్గొన్నారు.



# బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభం

**నేరేడుచర్ల సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**



నేరేడుచర్ల బిజెపి కార్యాలయంలో బుధవారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా శ్రీలతారెడ్డి బుధవారం ప్రారంభించారు. పట్టణ బిజెపి అధ్యక్షుడు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, శ్రీలతారెడ్డి చేతుల మీదుగా పార్టీ సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షుడు తాళ్ల నరేందర్‌రెడ్డి, బిజెపి నాయకులు ఉరుమళ్ల రామ్మూర్తి, శంకర్‌రెడ్డి, వెంకన్న, కాలం నాగయ్య, దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణపతి మండపాల వద్ద అన్నదానం



**నేరేడుచర్ల సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలు మండపాల్లో కొలువుదీరి పూజలు అందుకుంటున్న వినాయకుడి వద్ద బుధవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని హుజూర్‌నగర్ రోడ్డులో, మిర్యాలగూడ రోడ్డులో ఏర్పాటు చేసిన మండపాల వద్ద అన్నదాన కార్య క్రమం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకటరెడ్డి, 3వవార్డు కౌన్సిలర్ షహనాజ్, నాయకులు కొణతం రామిరెడ్డి, సరికొప్పుల నాగేశ్వరరావు, పాండునాయక్, వెంకటరెడ్డి, రఘు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా గణపతి నవరాత్రుల ఉత్సవాలు

**మేళ్లచెరువు సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన మేళ్లచెరువులో, మండలంలోని అన్ని గ్రామాల్లో, మై హోం ఇండస్ట్రీయస్ శ్రీనగర్ కాలనీలో, సువర్ణ కాలనీలో, రెయిన్ ఇండస్ట్రీయస్ ప్రియా నగర్ కాలనీలో గణపతి స్వామివారి 5వ రోజు బుధవారం నవరాత్రుల ఉత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. శ్రీవాసవి భవన్ ఆవరణలో కటకం కేశవరావు, కలవల రామారావు, కొప్పురావూరి సుబ్రహ్మణ్యం, ఊటుకూరు లక్ష్మిపతి దంపతులు పీటలపై



ఆశీనులై గణపతి స్వామివారికి, శ్రీవాసవి మాత అమ్మవారికి సహస్రనామ అర్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, విశేష అర్చనలు, పూజలు వైభవంగా నిర్వహించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, స్వర్ణ యాజి వెంకటనారాయణ, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# విధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

## రోగులకు మెరుగైన సేవలు అందించాలి

### డిఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్

*త్రిపురారం,11సెప్టెంబర్,ప్రభాతవార్త:*

ప్రభుత్వ వైద్యాన్ని పేద రోగులకు అందుబాటులోకి తీసుకురావడంతోపాటు విధులపట్ల అప్రమత్తంగా వ్యవహరించి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి పుట్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆయనకు మండల వైద్యాధికారి డా. ఆర్.శంకర్ పూలమొక్క ఇచ్చి



స్వాగతం పలికారు. అనంతరం ఆయన పిహెచ్‌సి పరిసర ప్రాంతాలను పరిశీలించి పారిశుధ్యంపై తగు శ్రద్ధవహించాలన్నారు.ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించి ఓపి సేవలను , ప్రసూతి వివరాలతోపాటు వ్యాక్సినేషన్ రక్త నమూనాల సేకరణ,జ్వర సర్వే,టైఫా యిడ్,మలేరియా, డెంగ్యూ జ్వరాల నియంత్రణకు తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు.డెంగ్యూ జ్వరాలపై ప్రజలు అపోహపడవద్దని ,గ్రామాలు,పట్టణాల్లో కొందరు అవగాహనలేని ప్రైవేట్ వైద్యులు అనవసరమైన వైద్య పరీక్షలతో రోగ నిర్ధారణ సమయంలో డెంగ్యూగా



పేర్కొంటూ అమాయకులను భయపెడుతున్నారని, శాస్త్రీయ పద్ధతుల ద్వారానే డెంగ్యూ నిర్ధారణ చేయాల్సి ఉందని ,డెంగ్యూపై పుకార్లు వ్యాపింపజేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.అర్హత లేని వైద్యులు వైద్యం చేసి ప్రజలను మోసం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.పరిసరాల వ్యక్తిగత పరిశుభ్రతతో తొంభైశాతం రోగాలను దూరం చేసుకోవచ్చని, వాతావరణంలో వచ్చిన మార్పులు సీజనల్ జ్వరాలు వస్తాయని వాటివల్ల భయపడాల్సిన అవసరం లేదన్నారు.ఇటీవల కురిసిన వర్షాలతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నా రు.జిల్లాలో కేవలం 140 డెంగ్యూ కేసులు మాత్రమే నమోదు అయ్యాయని అవి ప్రస్తుతం అదుపులో ఉన్నాయన్నారు. ఆరోగ్య కేంద్రాలలో మందులకు కొరత లేదని, అవసరమైన అత్యవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రోగులతో మాట్లాడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలపై ఆరా తీశారు.వైద్య ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించి విధులు నిర్వహించాలన్నారు. ప్రస్తుతం గ్రామాలో అంటు సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వైద్యారోగ్య సిబ్బంది గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు.ఆయన వెంట జిల్లా ఉప వైద్యారోగ్య శాఖ అధికారి డా.గీతావాణి, సిహెచ్ఓ మాతంగి వెంకటయ్య, సిబ్బంది యా దమ్మ ,గోపాల్ ొండ్డి,వెంక న్న,తదితరులు ఉన్నారు.

# బడుగు వర్గాల వైపు నిలిచే సిఎం

*తిరుమలగిరి 11 ప్రభాతవార్త*

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి బడుగు బలహీన వర్గాల వైపు నిలిచే ముఖ్యమంత్రి అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. బుధవారం తిరుమలగిరిలోని క్యాంప్ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటిలోని మహిళా యూనివర్సిటీకి దొరల సాయుధ పోరాటంలో సవాల్ విసిరిన చాకలి ఐలమ్మ పేరు పెట్టడం కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. చేనేత యూనివర్సిటికి కొండా లక్ష్మన్ బాపూజీ పేరు గద్దర్ పేరు మీద అవార్డులు ప్రజా భవన్‌కు మహాత్మ జ్యోతిరావు పూలే భవనం పేరు పెట్టి అభ్యుదయ వాదులకు పేదల పక్షాలన నిలబడే సిఎం అని సంకేతం తెలిపినట్లయిందని అన్నారు. సెప్టెంబర్ 17 ఆనాటి ఉద్యమంలో కాంగ్రెస్ కమ్యూనిస్టులకు మాత్రమే సంబంధాలు ఉన్నాయని ఏ పార్టీకి ఏలాంటి సంబంధం లేదని చెప్పారు. తిరుమలగిరి ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు ప్రారంభం కూడా జరిగిందని అసిఫాబాద్ కాలువకు మరమ్మత్తులు చేయించి పది చెరువులలో నీళ్లు నింపామని చెప్పారు. అసంపూర్తితో వదిలేసిన బిక్కేరు వాగుపైన ఐదు చెక్ డ్యాంలను పూర్తి చేయించి వాగులో నీళ్లు నిలవడానికి కృషి చేశామని తెలిపారు. బిక్కేరు వాగులో అక్రమంగా ఇసుక తీసుకెళ్తే దానికి అడ్డుకట్ట వేస్తానని స్పష్టం చేశారు. మూసిలో ప్రభుత్వ అవసరాలకు ఇసుక తీసుకెళ్తే తనకు సంబంధం లేదని తెలిపారు. వెనకబడిన తుంగతుర్తి నియోజకవర్గాన్ని ముందు వరుసలో నిలబెట్టడానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. త్వరలో



ఇండస్ట్రీయల్ పార్క్‌ను, ఇంటిగ్రేటేడ్ స్కూలు మంజూరు చేయించడానికి కృసి చేస్తానని తెలిపారు. వ్యవసాయం విద్య ఇండస్ట్రీయల్ పార్కు వంటి ఏర్పాటు చేసి నియోజకవర్గంలోని ముఖ్యమైన తిరుమలగిరి మండలాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ నెలలో నాలుగు మార్కెట్ కమిటీలను పూర్తి చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. జూనియర్ కళాశాల మంజూరు చేసిన సిఎం రేవంత్‌రెడ్డికి సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. తిరుమలగిరి మండలాల్లోని గుండెపురి హైస్కూల్ ప్రహారీ గోడ లేనందున దాని నిర్మాణానికి అధికారులతో మాట్లాడాలని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వై.నరేష్, పట్టణ శాఖ అధ్యక్షులు పేరాల వీరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు, పాలకుర్తి రాజయ్య, కొండల్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, బత్తుల శ్రీను, కందుకూరి లక్ష్మయ్య, హాపీజ్, ప్రియలత రాముగౌడ్, పత్తేపురం సుధాకర్ సరిత రేణుక, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యం ఏర్పాటు చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

### -జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ యశోద

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఆత్మహత్య నివారణ వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎల్.యశోద మాట్లాడుతూ.. విద్యార్థులు చదువులో ఫెయిల్ అయినంత మాత్రాన ఆత్మహత్యలు చేసుకోరాదని, జీవితం ఎంతో విలువైనదని, కానీ చదువు మాత్రమే భవిష్యత్తు కాదని, జీవించడానికి అనేక మార్గాలు ఉన్నాయని తెలియజేశారు. భవిష్యత్తుపై జీవితానికి ఒక లక్ష్యం అంటూ ఏర్పరచుకోవాలని, ప్రణాళికబద్ధంగా చదివితే తప్పకుండా విజయం సాధిస్తారని, ఉన్నత శిఖరాలను అధిరోహించి యువత ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పీఓఎస్‌సీడీ డాక్టర్ ఎం.సుమన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో మీకు సహాయం చేయడానికి ఆశా




కార్యకర్తలు ఉన్నారని, మీకు ఏలాంటి మానసిక ఆందోళన ఉన్నా వారిని సంప్రదించాలన్నారు. ఎవరు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రీతి స్వరూప్, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ పాపిరెడ్డి, కళాశాల సిబ్బంది హెచ్‌ఈ సాయి రెడ్డి, హెచ్‌ఈ వసంత, హెచ్‌ఈఓ ఇస్తారి శివ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రయాణంలో జాగ్రత్తలు పాటించాలి

### - ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

*ప్రభాతవార్త, సూర్యాపేట:*



సూర్యాపేట రూరల్ పోలీసు స్టేషన్ పరిదిలో గల జాతీయ రహదారి 65పై తేకుమట్ల వద్ద ఖమ్మం వైపు వెళ్ళే హైవే జంక్షన్‌ను, రాయినిగుడెం వద్ద యూ టర్న్ జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదాల బ్లాక్ స్పాట్స్ ఎస్పి ఎఆర్ అదనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి డిఎస్‌పి రవి, స్థానిక సిఐ సురేందర్ రెడ్డి, ఆర్ఐ నరసింహా, ఎస్ఐ బాలు నాయక్‌లతో కలసి పరిశీలించారు. బ్లాక్ స్పాట్స్ వద్ద రోడ్డు యొక్క స్థితిగతులు, లోపాలను పరిశీలించారు. తరచుగా జరుగుతున్న ప్రమాదాలకు గల కారణాలపై చర్చించి నివారణ చర్యలు తీసుకోవాలని ప్రమాదాలని నిరోదించాలని రోడ్డు ప్రమాదాల వల్ల ప్రాణాలు పోకుండా చూడాలని స్థానిక పోలీసు అధికారులను ఎస్పి ఆదేశించారు. స్థానికులతో మాట్లాడినాము అవగాహన కల్పించాలి అన్నారు. రాంగ్ రూట్‌లో వాహనాలు నడపవద్దు అని రైతులు అప్రమత్తంగా ఉండాలి. జాతీయ రహదారుల సంస్థ, గుత్తేదారు సంస్థ అధికారులతో కలిసి లోపల సవరణపై దృష్టి పెట్టాలి, ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. వాహనదారుల ప్రయాణ సమయంలో రోడ్లపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి, ప్రమాదాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి అని కోరారు. మద్యం మత్తులో వాహనాలు నడపవద్దు, వెనకాల వచ్చే వాహనాలు, ముందు వెళ్ళే వాహనాలను గమనిస్తూ వెళ్ళాలి అన్నారు.

# సెయిర్ పోర్టల్ ద్వారా 7 ఫోన్లు రికవరీ

### ఎస్ఐ కే.రజినికర్

*ఆలేరు ప్రభాతవార్త:*



వివిధ కారణాలతో పోగొట్టుకున్న, దొంగిలించబడ్డ సెల్ ఫోన్‌లను తిరిగి వారికి అందజేసిన ఘటన ఆలేరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సబ్ ఇన్‌స్పెక్టర్ కే.రజినికర్ తెలిపిన వివరాల ప్రకారం ఫిర్యాదు దారుల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి ఎక్విప్మెంట్ ఐడెంటిటి రిజిస్టర్(సెయిర్) పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్‌లను బ్లాక్ చేసి వివిధ ప్రాంతాల్లో రికవరీ చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగానే 7 సెల్ ఫోన్‌లను గుర్తించడం జరిగిందని తెలిపారు. ఆ విధంగా గుర్తించిన ఫోన్‌లను బుధవారం బాధితులకు అందజేశారు. అనంతరం ఫోన్‌లను ఎస్ఐ కే.రజినికర్‌కు పోలీస్ సిబ్బంది చంద్రశేఖర్, విజయలక్ష్మిలకు బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మహిళలు పండ్లు, ఆకుకూరలు బాగా తినాలి

### -మోత్కూర్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జ్యోత్స్న

*గుండాల ప్రభాతవార్త:*

మహిళలు పండ్లు, ఆకుకూరలు బాగా తిని ఆరోగ్యవంతులుగా ఉన్నప్పుడే బిడ్డల ఎదుగుదల సంపూర్ణంగా ఉంటుందని మోత్కూర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిని జ్యోత్స్న తెలిపారు. ఆమె బుధవారం మండలంలోని బురుజుబావి అంగన్‌వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లల ఎదుగుదలకు తల్లులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. వివిధ రకాల విటమిన్ల గురించి, పిల్లల ఎదుగుదల గురించి అవగాహన కల్పించారు. ప్రీ ప్రైమరీ విద్య కార్యక్రమాలు బలోపేతం చేయుటకు తల్లులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్ యాక్ పాషా బేగం, అంగన్ వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.